# కరీంనగర్ వార్త

బుధవారం 1, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు




2 లో..

## గులాబీ మయమైన
# జమ్మికుంట





**జమ్మికుంట, ప్రభాత వార్త:** బిజెపి ది ప్రజా వ్యతిరేక దుర్మార్గపు పాలన అని, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. హుజురాబాద్‌లో ఏదో చేస్తామని బిజెపి కల్లిబొల్లి కబుర్లు చెప్పి ఉప ఎన్నికల్లో గెలుపొందారని మంత్రి కేటిఆర్ విమర్శించారు. జమ్మికుంట పట్టణం గులాబీ మయంగా మారి సభా ప్రాంగణం జనసంద్రంతో మారు మ్రోగింది. కేటిఆర్ మొట్టమొదటిసారిగా సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. హుజురాబాద్ నియోజకవర్గంకులోని జమ్మికుంటలో మంగళవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ..... హుజురాబాద్ నియోజకవర్గంకు ఈటలను పరిచయం చేసింది కేసీఆర్ అని అలాంటి తండ్రి లాంటి కేసీఆర్‌ని పట్టుకుని ఈటల రాజేందర్ కేసీఆర్ రాష్ట్రానికి అరిష్టమని అనడం ఎంత వరకు సమంజసమని మండిపడ్డారు.

- బిజెపి ప్రభుత్వంది శుష్కప్రియాలు... శూన్య హస్తాలు...
- బిజెపి సర్కార్‌ది దుర్మార్గపు అసమర్థ ప్రజా వ్యతిరేక పాలన
- మాటలేమో సబ్ కా వికాస్... చేతలేమో సబ్ బక్వాస్ తీరు
- మోడీ చేసిన అప్పులు రూ. 100 లక్షల కోట్లు
- తెలంగాణలో అభివృద్ధి సంక్షేమంతో జనరంజక పాలన
- ఈటలకు రాజకీయ జన్మనిచ్చిన కేసీఆర్‌ను రాష్ట్రానికి అరిష్టం అనడం సిగ్గుచేటు
- దమ్ముంటే రా... బండి... కాలువలు తవ్వుదాం మంత్రి కేటీఆర్ సవాల్
- గుజరాతీయుల చెప్పులు మోస్తున్న బండి సంజయ్, ఈటల రాజేందర్
- ఐటి పురపాలక శాఖ మంత్రి కేటిఆర్





2వ పేజీలో...

## వరిపైరుకు మొగి పురుగు
# గండం

**- 10వేల ఎకరాల వరినారుకు మొగిపురుగు ప్రభావం**
**- ఆందోళనలో రైతాంగం**

**మంథని రూరల్ - ప్రభాతవార్త:** యాసంగి వరిసాగుపైన రైతులు పెట్టుకున్న ఆశలు మొగిపురుగు రూపంలో అడియాశలైపోతున్నాయి. మండలంలో యాసంగి సాగుకింద దాదాపు 18వేల ఎకరాలకు పైగా రైతులు వరిసాగుచేస్తున్నారు. వరినాట్లు పెట్టిన వారం రోజులు తిరగకముందే మొగిపురుగు వరిపైరును ఎదగకుండా వేర్లు కుళ్లి మొక్కలు ఎండిపోయేలా చేస్తుంది. ఇప్పటికే వేలాది రూపాయలు వెచ్చించిన రైతులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. వరినారు ఎదగటానికి రైతులు ఎన్ని మందులు వాడినను పురుగులమందు పిచ్‌కార్ చేసినను ఫలితం లేకుండా పోవటంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.

## అనుమతి లేని
# అక్రమ నిర్మాణాలు



2 లో..

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణం జిల్లాగా ఏర్పడ్డప్పటి నుండి పట్టణంలో ఉన్న భూములకు రెక్కలు వచ్చాయి. దీంతో గజం, ఇంచు జాగా కూడా వదలకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. మున్సిపల్ పట్టణ ప్రణాళికలో భాగంగా సెట్ బ్యాక్ లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ఇలాంటి నిర్మాణాలకు అడ్డే లేకుండా పోయింది.

**కౌన్సిలర్ భర్త అనుగ్రహం ఉంటేనే పనులు**

## మోడల్ పాఠశాలలను ప్రారంభోత్సవానికి
# సన్నద్ధం చేయాలి

**- మన ఊరు మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలి**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** మోడల్ పాఠశాలలను ప్రారంభోత్సవానికి సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సూచించారు. కమాన్‌పూర్ మండలంలోని రొంపికుంట, గుండారం గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం కలెక్టర్ సందర్శించారు.



2లో...

# గులాబీ మయమైన జమ్మికుంట

మొదటి పేజీ తరువాయి...





2004లో ఎమ్మెల్యే టికెట్ కోసం 33 మంది పోటీ పడగా కేసీఆర్ ఈటల రాజేందర్ కి టికెట్ ఇచ్చి గెలిపించుకుని రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన తండ్రి లాంటి కేసీఆర్‌ని అలా మాట్లాడడం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన చందంగా ఉందని అన్నారు. ఎవరి పాలన దేశానికి అదృష్టమో బిజెపి నేతలకు తెలియదా అని ప్రశ్నించారు. రాజకీయంగా జన్మనిచ్చిన పార్టీని దూషిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల ఖాతాల్లో రూ. 15 లక్షలు వేస్తామని ప్రధాని మోడీ చెప్పారని ఆ పదిహేను లక్షల ఎవరి ఖాతాలో పడ్డాయో చెప్పాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ ప్రధాని మోదీ దేవుడని అంటున్నాడని, మోడీ ఎవరికి దేవుడని కేటిఆర్ ప్రశ్నించారు. పెట్రోల్, డిజీల్, నిత్యావసర సరుకుల ధరలు పెంచినందుకు మోడీ దేవుడా అని ఆయన నిలదీశారు. మసీదులు తవ్వడం కాదు బండి దమ్ముంటే కాలువలు తవ్వుదాం అని బండి సంజయ్ కి కేటిఆర్ సవాల్ విసిరారు. మాట్లాడితే హిందుస్థాన్, పాకిస్తాన్ అంటారని మండిపడ్డారు. బండి సంజయ్, ఈటల రాజేందర్‌లకు గుజరాతీయుల చెప్పులు మోసే సోకు వాళ్ళకు ఉండవచ్చని ఆయన ఎద్దేవా చేశారు. మాటలేమో సబ్కా వికాస్... చేతలేమో సబ్కా బక్వాస్ రీతిన మోడీ పాలన సాగుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధి సంక్షేమంతో కూడిన జనరంజక పాలన సాగుతూ దేశానికి రోల్ మోడల్‌గా మారిందన్నారు. నిధుల విషయంలో కేంద్ర ప్రభుత్వ తెలంగాణ పట్ల వివక్ష చూపుతోందని, మోదీ ప్రభుత్వం నయా పైసా తెలంగాణ కి ఇవ్వలేదని కనీసం ఓ విద్యాసంస్థ కూడా ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. పన్నుల రూపంలో తెలంగాణ రాష్ట్రం కేంద్రానికి చెల్లిస్తున్న దాంట్లో కనీసం 40 శాతం కూడా తిరిగి ఇవ్వలేపోతుందని కేటిఆర్ తెలిపారు. తెలంగాణ నుంచి నవోదయ పాఠశాల, మెడికల్ కాలేజీ, ఒక ట్రిబుల్ ఐటి గాని కొత్తగా ఇచ్చింది ఏమి లేదన్నారు. విద్యార్థులు విషయంలో ఆలోచన చేయాలి మాటలేమో సబ్కా సాత్ సబ్ కా వికాస్ కానీ చేసేదేమో సబ్కా బక్వాస్ ఏమి ఉండదంటూ విమర్శించారు. కొత్త జిల్లా ఏర్పడితే జిల్లాలో నవోదయ పాఠశాల ఇవ్వాలి కేంద్రం తెలంగాణ మీద కక్షగొట్టి దుర్మార్గమైన వ్యవహారం చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ నేరవేర్చలేదు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఐటిఐఆర్ పారిశ్రామిక కారిడార్ పారిశ్రామిక కాలనీలు ఇతర హామీలు తొమ్మిది ఏళ్ళలో ఏ ఒక్కటి నేరవేర్చని దుర్మార్గ ప్రభుత్వం, అసమర్థ ప్రభుత్వం కేంద్రంలో కొనసాగుతుందని మండిపడ్డారు.

**ఏడేళ్ళలో మోడీ చేసిన అప్పులు రూ. 100 కోట్లు...** దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నరేంద్ర మోదీ కంటే ముందు 14 మంది ప్రధాన మంత్రులు రూ. 54 లక్షల కోట్లు అప్పు చేస్తే ఏడేళ్ళలో నరేంద్ర మోదీ రూ. 100 లక్షల కోట్లు అప్పులు చేశారని ప్రతి ఒక్కరిపై రూ. ఒక లక్షల ఇరవై వేల అప్పు ఉందంటే దానికి కారణం నరేంద్ర మోదీ అని కేటిఆర్ తెలిపారు. 100 లక్షల కోట్లతో నరేంద్ర మోదీ చేసిన ఒక్క మంచి పని లేదని అదే కేసీఆర్ ప్రభుత్వం ప్రపంచంలోనే అతి పెద్దదైన కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మించిందని అన్నారు. రాష్ట్రంలో అప్పు తెచ్చి ఉత్పాదక రంగానికి పెట్టుబడి పెట్టి భవిష్యతరానికి భరోసా కల్పించామని వివరించారు. మహారాష్ట్రలో కట్టిన అక్రమ ప్రాజెక్టు వల్ల ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టు ఉనికిని కోల్పోతుంటే కట్టిన అక్రమ ప్రాజెక్టు వల్ల ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టు ఉనికిని కోల్పోతుంటే పునర్ జీవనం పథకం ద్వారా బాగు చేసింది కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. అప్పు చేసిన ప్రజల అవసరాల కోసమేనని మోడీ లాగా కార్పొరేట్లకు దోచిపెట్టి అప్పులు చేయలేదని చురకలు అంటించారు. 2014లో పెట్రోల్ ధర రూ. 70, ఈరోజు పెట్రోల్ ధర 110 రూపాయులు ఉంది. సెస్, ఎక్సైజ్ సుంకంపేరున 8 ఏళ్ళలో ప్రజల నుంచి రూ. 35 లక్షల కోట్లు ముక్కు పిండి వసూలు చేశారని, లెక్కలు లేవు తెలిసిందల్లా ఒక్కటే హిందూస్థాన్, పాకిస్తాన్, హిందూ ముస్లీం ఇది తప్ప పనికొచ్చే పని ఒక్కటి లేదని అన్నారు. కార్పొరేట్ దోస్తులకు 12 లక్షల కోట్లు మాఫీ చేసింది వాస్తవం కాదా అని కేటిఆర్ ప్రశ్నించారు. రైతు బంధు పథకం ద్వారా రైతులకు కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 65వేల కోట్లు చెల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పి ఛైర్మన్లు, మున్సిపల్ ఛైర్మన్లు, ఎంపిపిలు, రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్, జడ్పి ఛైర్ పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, దేశిని స్వప్న కోటి, కేడిసిబిబి వైస్ ఛైర్మన్ పింగిళి రమేష్, జమ్మికుంట పిఏసిఎస్ ఛైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, మాజీ మార్కెట్ ఛైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, పోల్నేని సత్యనారాయణ రావు, మున్సిపల్ ఛైర్మన్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సింగిల్ విండో అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని అక్రమ నిర్మాణాలు

మొదటి పేజీ తరువాయి...

ఇంటిని కట్టుకునేటప్పుడు అనుమతులు సక్రమంగా తీసుకుంటున్నారు. కానీ ఇంటి యజమానులు నిర్మించే అప్పుడే అసలు బాగోతం మొదలవుతుంది. ఇంచు జాగా కూడా వదలకుండా రోడ్డుపైకి వచ్చి నిర్మాణాలు చేస్తున్నారు. సిరిసిల్ల పట్టణం 33వ వార్డు బీవై నగర్‌లో ఒక వ్యక్తి ఇంటి నిర్మాణం చేస్తున్నాడు. గతంలో మున్సిపల్ ఎన్నికల్లో ఇతను అదే వార్డులో కౌన్సిలర్‌గా పోటీచేసి ఓడిపోయాడు. కొత్తగా ఇంటి నిర్మాణం అదే వార్డులో నిర్మించడానికి పూనుకున్నాడు. దానికి ఎలాంటి అనుమతులు మున్సిపల్ నుండి తీసుకోలేదు. అక్కడ గెలిచిన మున్సిపల్ కౌన్సిలర్ భర్త ఇంటి నిర్మాణం నిలుపుదల చేయించడంతో ఆరు నెలలుగా నిర్మాణం నిలిచిపోయింది. మధ్యవర్తులతోని మాట్లాడించడంతో ఫలితం.. ఫలించింది. గతంలో వార్డులో నాపై పోటీ చేశాడన్న ఒక కారణంతో నిర్మాణాన్ని నిలిపివేయించాడని విశ్వసనీయ సమాచారం. ఇంటి నిర్మాణానికి మున్సిపల్ నుంచి ఎలాంటి పర్మిషన్ లేదు. బీవై నగర్ ప్రధాన రహదారి వెంట ఉన్న నిర్మాణాలు కమర్షియల్ జోన్‌లోకి వచ్చాయని మున్సిపల్ పట్టణ ప్రణాళిక అధికారులు తెలిపారు. ఇతని నిర్మాణం ఒక పిల్లరు సిరిసిల్ల ప్రధాన మురికి కాల్వకు దగ్గరగా పిల్లర్ వేసి నిర్మాణం చేస్తున్నాడు. ఇలాంటి పర్మిషన్ లేని ఇంటి నిర్మాణాలకు కౌన్సిలర్ భర్త అండదండలు ఉంటేనే నిర్మాణాలు కొనసాగుతాయి.

**అనుమతులు లేవు...:** సిరిసిల్ల మున్సిపల్ పట్టణ ప్రణాళిక అధికారులను దీనిపై వివరణ అడుగగా ఆ ఇంటి నిర్మాణానికి ఎలాంటి అనుమతులు మున్సిపల్ నుండి లేవని అధికారులు తెలిపారు. పేదవాడు చిన్న రేకులు వేసుకుంటేనే హడావుడి చేసే ప్రజాప్రతినిధులు అధికారులు ఇలాంటి అక్రమ కట్టడ నిర్మాణాలను కట్టడి చేయాల్సిన మున్సిపల్ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.



## వరిపైరుకు మొగి పురుగు గండం

మొదటి పేజీ తరువాయి...

కొంతమంది రైతులు కుళ్లిపోయిన వరినారును తీసేసి మళ్లీ కొత్తగా వరినాట్లు వేస్తున్నారు. రైతులు ఇప్పటికే ఒక్కో ఎకరానికి రూ.14నుండి రూ.15వేల వరకు ఖర్చుచేసి ఉండటంతో చిన్నసన్నకారు రైతులు మళ్లీ వరినాట్లకు పెట్టుబడి పెట్టే పరిస్థితుల్లో లేరు. కుళ్లిపోయిన వరిపైరును మందులతో దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారు. దుక్కిదున్ని నాటువేసిన నాటినుండి మొదలుకొని ఒక్కొక్క ఎకరానికి రైతులుదాదాపు రూ.15వేల వరకు ఖర్చుచేశారు. మొగిపురుగు ప్రభావంతో వరినాట్లు వేసిన పొలాలు ఎర్రబడిపోయి పిలకలు రాలిపోవటంతో ఎన్ని క్రిమిసంహారక మందులు చల్లిన పిచికార్‌చేసిన ఫలితం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు వ్యవసాయ అధికారులు సూచించినా 3జి 4జి గుళికలు కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ అంప్లిగో వంటి క్రిమిసంహారక మందులు పిచ్‌కార్ చేసినను ఏమాత్రం ఫలితం లేకుండా పోతుందని రైతులు పేర్కొన్నారు. యాసంగిలో వరి పీలక దశలోనే మొగిపురుగు ఉధృతి ఎక్కువ ఉండటంతో ఈ సీజన్లో పంట నష్టం తప్పదని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మంథని మండలంలో యాసంగిలో దాదాపు 18వేల ఎకరాల్లో వరిసాగుచేస్తున్నారు. వాతావర్ణ మార్పులు చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో మొగి పురుగు ఉధృతి ఎక్కువగా కనిపిస్తుందని రైతులు పేర్కొంటున్నారు.

**రైతులు ఆందోళన చెందవద్దు పురుగు ఆరికట్టే చర్యలు చేపట్టండి**
**- వ్యవసాయ అధికారి శ్రీకాంత్**

వాతావర్ణంలోని మార్పులు చలితీవ్రత ఎక్కువ ఉండటంతో యాసంగిలో మొగి పురుగు ఉధృథి ఎక్కువగా ఉందని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ తెలిపారు. దీనికి రైతులు కార్డప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ కార్డప్ హైడ్రోక్లోరైడ్ 4జి 10కిలోలు కార్బో ఫ్యూరన్ 3జి క్లోరాంట్రా నీలి ప్రో గుళకలు వేయటం వలన మొగి పురుగు కొంతవరకు నివారణ చేయవచ్చునని ఆయన తెలిపారు. రైతులు ఆందోళనకు గురికాకుండా పురుగును ఆరికట్టువిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## జగిత్యాల కలెక్టర్ జి.రవి మహబూబ్‌నగర్‌కు బదిలీ

**జగిత్యాల ఇంచార్జీ కలెక్టర్‌గా కరీంనగర్ కలెక్టర్ ఆర్‌వి.కార్నన్ నియామకం**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం చేపట్టిన ఐఏఎస్ బదిలీలో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ గుగులోతు రవిని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది. అలాగే జగిత్యాల జిల్లా ఇంచార్జీ కలెక్టర్‌గా కరీంనగర్ కలెక్టర్ ఆర్‌వి. కర్నాన్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## మోడల్ పాఠశాలలను ప్రారంభోత్సవానికి సన్నద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి...



సందర్శనకు వచ్చిన కలెక్టర్‌కు విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఏడు ప్రభుత్వ పాఠశాలలకు రూ.1,24,06,758ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో భాగంగా పాఠశాలల్లో అభివృద్ధి పనుల నిర్వహణ తీరును పరిశీలించారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న గదులను అంగన్‌వాడీ కేంద్రాలకు కేటాయించాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన తీరును పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరును అడిగి తెలుసుకోవడంతోపాటు రికార్డులను పరిశీలించారు. మొదటి తరగతి విద్యార్థులను బోర్డుపై రాసిన ఆంగ్ల పదాలను ఈ సందర్భంగా కలెక్టర్ చదివించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.

**గుండారం సర్పంచ్‌ను అభినందించిన కలెక్టర్... :** గుండారం ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులు పూర్తి చేయడంతోపాటు పంచాయతీ ఆదాయం పెంచేందుకు మెగా పల్లె ప్రకృతి వనంలో ఆయిల్ ఫామ్ పంట సాగుకు శ్రీకారం చుట్టినందుకు కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సర్పంచ్ ఆకుల ఓదెలును అభినందించారు.

**కలెక్టర్‌కు పలువురి వినతులు...:** మండలంలో సందర్శించిన కలెక్టర్‌కు ఆయా గ్రామాల సర్పంచ్‌లు కటకం రవీందర్, ఆకుల ఓదెలు వివిధ సమస్యలపై వినతి పత్రాలను సమర్పించారు. గుండారంలో సర్వే నెంబర్ 174లోని అసైన్డ్ భూమిలో ప్రస్తుతం మోకాపై ఉన్న వారికి పట్టా పాసు బుక్కులు జారీ చేసే విధంగా చూడాలని సర్పంచ్ ఓదెలు విన్నవించారు. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ లబ్దిదారులు దరఖాస్తులు చేసుకుంటే తహశీల్దార్ ప్రత్యేక పరిశీలన చేసి నివేదిక పంపిస్తే పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే రొంపికుంట గ్రామంలో గల సర్వే నెంబర్ 85లోని ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామ పంచాయతీకి కేటాయిస్తే ఆయిల్ పామ్ సాగు చేసి గ్రామ పంచాయతీ ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తామని, ఆ దిశగా ప్రభుత్వ భూమి కేటాయించేలా చూడాలని కలెక్టర్‌కు సర్పంచ్ కటకం రవీందర్ వినతి సమర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, స్థానిక సర్పంచ్‌లు ఆకుల ఓదెలు, కటకం రవీందర్, ఉప సర్పంచ్ రాచకొండ చంద్రమౌళి, గుమ్మడి సతీష్, ఎంపిడిఓ విజయ్ కుమార్, తహశీల్దార్ దత్తు ప్రసాద్, మండల విద్యాధికారి పల్లెపాటి సంపత్ రావు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ ఏలువాక సతీష్ తదితరులున్నారు.



# పెరిగిన బోనస్ చెల్లించాలి - చంద్రుపట్ల సునీల్‌రెడ్డి

రామగిరి, జనవరి31, ప్రభాతవార్త

సింగరేణి సంస్థలో కాంట్రాక్టు పద్ధతిలో నడుస్తున్న వాహనాలకు కాంట్రాక్టు డ్రైవర్లుగా పనిచేస్తున్న వారికి పెరిగిన బోనస్‌ను వేంటనే చెల్లించాలని బీజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి డిమాడ్ చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా పరిధిలో వివిధ వాహనాలకు కాంట్రాక్టు డ్రైవర్లుగా పనిచేస్తున్నా వారితో సెంటినరీ కాలనీలోని జీయం కార్యలయం ముందు చేస్తున్న ధర్నాకి మద్దతును తెలిపి వారితో మాట్లాడారు. అనంతరం వారితో ఏఐటీయూసీ కార్యలయంలో సమావేశమైయ్యారు. ఈసందర్బంగా చంద్రుపట్ల



సునీల్‌రెడ్డి మాట్లాడుతూ వేంటనే పెరిగిన బోనస్ చెల్లించడంతో పాటు చట్టబద్ధమైన హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజెపి ఆధ్వర్యంలో పోరాడాల్సి వస్తుందని హెచ్చా రించారు. ఈకార్యక్రమంలో బీజెపి సీనియర్ నాయకులు మూల్కూరి శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, ఏఐటీయూసీ రాష్ట్ర బుర్ర తిరుపతి గౌడ్, బీజెపి నాయకులు మల్లారుపు అరుణ్ కుమార్, మట్ట శంకర్, రాము, సదానందం, తోట్ల రాజు, తదితరులు కాంట్రాక్టు డ్రైవర్లులున్నారు.

## మనఊరు-మనబడి పనులను పరిశీలించిన ఎంపిపి దేవక్క

రామగిరి, జనవరి31, ప్రభాతవార్త

రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలంలోని ప్రభుత్వ పాఠశాల్లో జరుగుతున్న మనఊరు–మనబడి పనులను ఎంపిపి ఆరేల్లి దేవక్క మంగళవారం పరిశీలించారు. వివరాల్లోకి వేల్లితే రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలంలోని అదే విధంగా నరసింహులపల్లిలోని ప్రభుత్వ



పాఠశాల్లో జరుగుతున్న మనఊరు–మనబడి పనులను మండల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా పాఠశాల్లో పూర్తిచేసిన పనులను పరిశీలించిన ఎంపిపి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పూర్తి చేసిన పనులను పరిశీలించడం జరిగిందన్నారు. అదే విధంగా పూర్తయిన వాటిని త్వరలో ప్రారంభించడంలో భాగంగా పరిశీలించడం జరిగిందన్నారు. అదే విధంగా ఈపాఠశాల్లో వివిధ పూల చెట్లను, తదితర చెట్లను పెట్టాలని కాంట్రాక్టర్‌కి సూచించారు. ఆమె వెంట ఎంపిడీఓ రమేష్, ఎంపిఓ కాటం భాస్కర్, పంచాయితీ ఏఈ గుండారపు మల్లేష్, స్కూల్ ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో ఆవు మృతి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని మూలరాంపూర్ గ్రామంలో ఓ ఆవు మంగళవారం ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. కాగా మృతిచెందిన ఆవు విలువ దాదాపు రూ60వేల విలువ ఉంటుందని ఆవు యాజమాని, రైతు కానుగంటి సురేష్ తెలిపారు. అలాగే ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వేడుకున్నాడు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన సయ్యద్ ముజీబ్ కుటుంబాన్ని డాక్టర్ గోలిమోహన్ పరామర్శించారు. ఇటీవల ముజీబ్‌కు చెందిన టాటా ఎస్‌ను ఇంటిముందు పార్క్ చేయగా, గుర్తు తెలియని వ్యక్తులు ఆటోను దహనం చేశారు. దీంతో గోలి మోహన్ వారిని పరామర్శించి, తన వంతు సహయక సహకరాలు అందిస్తామని హామి ఇచ్చారు. ఆయన వెంట గ్రామ ఆటో యూనియన్ నాయకులు ఉన్నారు.

## సింగరేణి పరిరక్షణకు ఐక్య ఉద్యమాలే శరణ్యం

రామగిరి, జనవరి31, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలే శరణ్యమని టిజిఎల్‌బిఎస్,ఐఎఫ్‌టీయూ నాయకులు అన్నారు. వివరాల్లోకి వేళ్లితే మంగళవారం రామగిరి మండలంలోని సెంటినరీకాలనీలో ఐఎఫ్‌టీయూ కార్యయలంలో తెలంగాణ గోదావరి లోయ బోగ్గుగని కార్మిక సంఘం 11వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సింగరేణి బొగ్గు పరిశ్రమ ఆదాని, అంబానిల ఆధిపతనంలోకి వెళ్లిందని ఆరోపించారు. దీంతో అనేక కార్మిక హక్కులు కాలగర్బంలో కలిసిపోతాయని, పనిబారం పెరుతుందని, అదే విధంగా అనేక హక్కులను అనగదొక్కుతారని అన్నారు. ప్రసుత్తం సింగరేణిని కాపాడలంటే ఐక్య ఉద్యమాలే శరణ్యమన్నారు. ఈకార్యక్రమంలో టిజిఎల్‌బిఎస్,ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేష్, తదితర నాయకులు కృష్ణ, వెంకన్న, తదితరులున్నారు.

## అదనపు గుంత మరుగుదొడ్ల నిర్మాణం కోసం భూమి పూజ

ప్రభాతవార్త,గంగాధర.



గంగాధర గ్రామ పంచాయితీ పరిధీలో అదనపు గుంత మరుగుదొడ్ల నిర్మాణంలో కోసం గ్రామ సర్పంచ్ మడ్లపెల్లి గంగాధర్ మంగళవారం భూమిపూజ చేశారు. రెండు గుంతల మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం మంజురు చేయడంతో భూమిపూజ చేసినట్లు తెలిపారు. గ్రామంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వై బాస్కర్‌రావు,స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ ప్రతినిధి వేణుప్రసాద్,యునిసెఫ్ క్లస్టర్ ఫెసిలిటేటర్ తాళ్ళ వెంకటేష్,పంచాయితీ కార్యదర్వి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక డంప్‌లు పట్టివేత

### -సీజ్ చేసిన అధికారులు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని పద్మనగర్ గ్రామ శివారులో గల నాగుల ఎల్లమ్మ గుడి, కస్తూర్బా స్కూల్ వద్ద ఉన్న ఇసుక డంప్‌లను స్థానిక ఎస్ఐ లక్ష్మారెడ్డి పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో పట్టుకొని తహసీల్దార్ సదానందంకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి ఆర్ఐ మధును పంపించి ఇసుక డంప్‌లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా అక్రమ ఇసుక రవాణా చేసిన డంపులు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు.

# నేరాలు-దారుణాలు



## దళారి అండతో రామగిరిలో ఇసుక దందా..!

రామగిరి, జనవరి31, ప్రభాతవార్త



రామగిరి మండలంలోకి వివిధ ప్రాంతాలు మంథని, గుంజపడుగు, ఖమ్మంపల్లి, తదితర ప్రాంతాల మానేరు పరీ వాహక ప్రదేశాల్లోంచి అక్ర మంగా ఇసుకను రామగిరి మండలంలోని ఓ దళారి అండతో మంథనికి చెందిన ఇసుక వ్యాపారి వవరుసయ్య..? కొనసాగిస్తూ ప్రభుత్వ ఆదాయంకు గండి కొడుతున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అయితే నిత్యం తెల్లవారు జామున 3గంటల నుంచి దళారి బైక్‌పై ఎస్కాడ్ లా ముందు వస్తూ అక్రమ ఇసుక ట్రాక్టర్లును నడిపిస్తున్నాడని దీంతో ప్రభుత్వం వచ్చే లక్షల ఆదాయం దళారు జేబుల్లోకి చేతుందని గుసగులు వినికిడి. అదే విధంగా రామగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో అవసరం ఉన్న ప్రజలనుంచి అధిక మొత్తం దోచుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. సంబంధిత అధికారులు ఇప్పటికైన ప్రత్యేక స్కాడ్‌లతో తనిఖీల్లు నిర్వహించి అక్రమ ఇసుకను అడ్డుకుంటారో, అదే విధంగా దళారిని పట్టుకుంటారో చూడాలి.

## పౌరులందరు సమానులే అంటరానితనం ఉండరాదు

పెగడపల్లి- ప్రభాతవార్త :




పౌరు లందరు సమానులే అంటరాని తనం ఉండరాదని తహసీల్దార్ క్రిష్ణ చైతన్య అన్నారు. మండలం లోని నర్సింహు నిపేట గ్రామంలో అధికారులు మంగళ వారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కుల మత బేధాలు, అంటరానితనం ఉండరాదని, కుల మతాలకతీతంగా తారతమ్య బేధాలు లేకుండా పండుగలు నిర్వహించుకోవాలన్నారు. అందరు సమానులే అని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెరువట్ల బాబుస్వామి, ఎంపివో మహేంధర్, ఎస్ఐ కొక్కుల శ్వేత, విద్యాధికారొ శ్రీనివాస్,ఆర్ఐ శ్రీనివాస్, ఉప సర్పంచ్ చంద్రారెడ్డి అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీవో సస్పెండ్

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఎల్లవ్వ అనే మహిళ ఇంటి నిర్మాణ అనుమతికి 9 నెలలు ఆలస్యం చేసినందుకు, అటెండెన్స్ రిజిస్టర్ సరిగా మెయింటైన్ చేయనందుకు అలాగే ఎంక్వయిరీ చేసేటప్పుడు డ్యూటీకి అటెండ్ కానందుకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎంపివో వెంకటేశ్వర్లును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ సిద్దోగం కార్యక్ర మంలో రేణుక ఎల్లమ్మ తల్లిని మంగళ వారం కరీంనగర్ ఉమ్మడి జడ్పీ మాజీ చైర్‌పర్సన్, బిజెపి రాష్ట్ర నాయ కురాలు తుల ఉమ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు. ఆమె వెంట చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మ్యాకల మహిపాల్ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ సాధారణ సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని పురపాలక సంఘ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో 21అంశాలను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య ఎంపికై 3సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కౌన్సిల్ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఇందుకు సహకరించిన కోరుట్ల ఎమె ల్యే విద్యాసాగర్‌రావు, కౌన్సిలర్స్ కు, ప్రజలకు ధన్యవాదాలు



తెలుపుతున్నామన్నారు. మిగిలిన 2సంవత్సరాలు పట్టణాభివృద్ధికి సహకరిస్తూ రాష్ట్రంలో ఉత్తమ మున్సిపాలిటీగా కోరుట్లను తీర్చి దిద్దు దామ న్నారు. ఈ సమా వేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కమీషనర్ ఎండి. అయాజ్, డీటీసీపీఓ శ్రీనివాస్ రావు, ఏఈ లక్ష్మీ, టీపీఎస్ రమ్య, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఓ తిరుపతి, శాని టరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, కౌన్సిల్ సభ్యులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత దుస్తుల పంపిణి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మాదాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత దుస్తులను జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్‌లు మంగళవారం పంపిణి చేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యతోపాటు ఉచిత దుస్తులను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్లూరులో పశువైద్య శిబిరం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని కల్లూరు గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈమేరకు పశువుల చూడి పరీక్షలు,గర్భకోశ వ్యాధుల చికిత్స అందించారు. దూడలకు నట్టల మందుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనతడుపుల అంజయ్య, ఉపసర్పంచ్ సంకే రాకేష్,పశువైద్యులు ధీరాజ్, డి.హిమాజ, పశువైద్య బృందం,రైతులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసంకల్ప విఘ్నేశ్వరాలయం 19వ వార్షికోత్సవ వేడుకల కరపత్రాలను స్థానిక విఘ్నేశ్వరాలయంలో మంగళవారం ఆవిష్కరించినట్లు ఆలయ అధ్యక్షుడు, విశ్వహిందూ పరిషత్ నగరశాఖ అధ్యక్షులు, జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త సురేష్ తెలిపారు. ఈ నెల 3న ఆలయంలో సుప్రభాత, గణపతిపూజ, కళస్థాపన, రక్షాకంకణంలతో పాటూ పంచామృతాభిషేకాలు, గణపతి సహస్ర మోదుక హవనం, 108బోగాల నైవేద్యం, అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, పాల్గొన్నారు

## కాండం తొలుచు పురుగుపై అవగాహన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామ రైతులకు కాండం తొలుచు పురుగు నివారణపై మండల వ్యవసాయ అధికారి నాగమణి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాండం తొలుచు పురుగు నివారణకై కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 50ఎస్పీ మందును ఎకరానికి 400 గ్రాముల పిచికారి చేయాలని సూచించారు.జింక్ లోపం ఉంటే వరి పోలాల్లో జింక్ సల్ఫేట్ పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతిపెల్లి గంగరాజు, ముత్తయ్య, రైతు సమన్వయ సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు తమ్మనపెల్లి చంద్రప్రకాష్, ఎఈఓ సంధ్యరాణి,రైతులు లక్పతి,సత్తన్న, రాజేశం, ఆశన్న,వెంకటి,స్వామి,రైతులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న ఫోక్ యూట్యూబర్స్ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ పేరుతో ఉమ్మడి జిల్లా ఫోక్ యూటూబర్స్ ఈ నెల 5న వేడుకలు నిర్వహిస్తున్నట్లు జగిత్యాల ఐటీఎఫ్ జిల్లా బాధ్యులు రాజ్‌నరేంద్ర తెలిపారు. యూట్యూబ్, గూగుల్‌లో గుర్తింపు పొంది, ఉపాధి పొందుతున్న కళాకారులు "యూట్యూబ్ తల్లి" "గూగులమ్మ" పేరుతో బద్ది పోచమ్మ తల్లి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేములవాడ మహారాజ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 5న సాయంత్రం ఒగ్గు కథ పితామహుడు మిద్దె రాములు గద్దపై కళాకారులు వేడుకలను నిర్వహించనున్నారన్నారు. ఈ కార్యక్రమ పోస్టర్‌లను కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్ కళాకారులు స్థానిక సాయిబాబా ఆలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఏములాడ మహిపాల్, నడిగడ్డ రాజు, మల్లికార్జున్, అల్లె మధు, ఆలయ నిర్వాహకులు పోతని ప్రవీన్, పిఎల్. రెడ్డి, సుమన్, ఎండి.సనావోద్దీన్, గూడ రమేష్, దగడ్ క్రాంతి, టేకుల గోపి, బొద్దు రాజేష్, పేర్ల సుధాకర్, భూమేశ్వర్, హిమజశర్మ, మానస, వనిత తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

### బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ఇంచార్జీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బడుగు బలహీన వర్గాల అభివృద్ధే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్,ఇంచార్జీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌లు పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ,అర్బన్ మండలానికి చెందిన 20 మంది లబ్దిదారులకు రూ.6 లక్షల విలువగల చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,జగిత్యాల ఇంచార్జీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,జెడ్పిటిసి మహేష్,ఎచ్‌సిఎ జిల్లా మెంబర్ దావ సురేష్ పాల్గొన్న సర్పంచులు గంగాధర్,స్వప్న రాజేశ్వరరెడ్డి,ప్రభాకర్,లక్ష్మణ్‌రావు,ఎంపిటిసి మల్లారెడ్డి, యూత్ అధ్యక్షులు గిరి,శేఖర్,ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు, రైతుబంధు మండల కన్వీనర్ శంకర్,నాయకులు మనాల కిషన్,గంగాధర్, అడువాల లక్ష్మన్,సుధాకర్,కొలగాని సత్యం,శ్రీనివాస్, ముత్తు,వంశీ, నరేష్,ప్రభు, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన పిఆర్టీయు టిఎస్ జిల్లా నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అగ్గడి భాస్కర్‌ను కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి,2023 సంవత్సర డైరీ అందించిన పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, బోయినపల్లి ఆనందరావు,రాష్ట్ర అసోసియేట్ అధ్య క్షులు నంది శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా ఉపాధ్యాక్షులు చీటి భూపతిరావులు ఉన్నారు.

## శాఖపూర్‌లో సివిల్ రైట్స్‌డే

వెల్గటూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాఖపూర్ గ్రామంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ దొంత రాజేశ్వరి ఆధ్వర్యంలో సివిల్ రైట్స్‌డే మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరు పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు.గ్రామంలో కుల వివక్షను విడనాడి,అంటరాని తనాన్ని రూపుమాపి,అందరూ సమానత్వంతో మెలగాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలసాని రవి,ప్రజలు పాల్గొన్నారు.

## రామగిరి హాల్టింగ్‌కు అభయం ఇచ్చిన రైల్వే ఉన్నతాధికారులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం ఓదెల గ్రామ సర్పంచ్ కుమారుడైన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మంగళవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే ఉన్నతాధికారులను కలిసి వారిని ఓదెల రైల్వే స్టేషన్‌లో రామగిరి ప్యాసింజర్ ను హాల్టింగ్ కొరకు ఎన్నో రోజుల నుండి ప్రయత్నం చేస్తున్నామని వారికి వివరించగా వారు స్పందించి మహాశివరాత్రి వరకు ఓదెలలో రామగిరి హాల్టింగ్ చేస్తామని రైల్వే ఉన్నతాధికారులు పూర్తి హామీ ఇచ్చారని నాయకులు ఆకుల మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

జగిత్యాల వార్త

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

## అభివృద్ధి పనుల్లో అలసత్వం ప్రదర్శించవద్దు
## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలి
## జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు.మంగళవారం జగిత్యాల అర్బన్ మండల ఎంపిపి ములసావు లక్ష్మి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.అనంతరం పదవి విరమణ అవుతున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వరూప రాణికి శాలువాతో సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ మండల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.మాస్టర్‌ప్లాన్ గురించి మాట్లాడుతూ శాసన సభ్యులు సంజయ్ కుమార్, మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్సీ కవిత,మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్‌ల సహకారంతో తప్పకుండా మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ ప్రజల మేలు కోసం పనిచేసే ప్రభుత్వం కాబట్టి మాస్టర్‌ప్లాన్‌ను స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారని అన్నారు.ఈ రోజుల్లో రైతులను గుండెల్లో పెట్టుకొని చూసుకునే ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం,అన్నదాతకు అండగా నిలిచింది.దేశంలోనే కేసిఆర్ ఒక్కరే అని అన్నారు.కాబట్టి రైతులు ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేష్,అర్బన్ మండల సర్పంచ్ గంగాధర్,ప్రభాకర్,లక్ష్మారెడ్డి,రౌతు జయ,ఎంపిటిసిలు శేఖర్‌రెడ్డి,మల్లారెడ్డి,డిఎల్‌పివో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జగిత్యాల మండల వివోఏల ఆత్మీయ సమ్మేళనం

*జగిత్యాల,ప్రభాతవార్త :*



తెలంగాణ భవన్,హైదరాబాద్‌లో రాష్ట్ర సెర్ప్ వివోఏల తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ ముందస్తు వేడుకలను గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని జగిత్యాల మండల ఐకెపి వివోఏల అధ్యక్షురాలు జక్కుల జల,ప్రధాన కార్యదర్శి సిహెచ్ స్వప్న,కోశాధికారి యం.శేఖర్ తెలిపారు.మంగళవారం జగిత్యాల రూరల్ మండల సెర్ప్ కార్యాలయంలో ఎపియం వి.గంగాధర్‌కి సమాచారం వివోఏలు హైదరాబాద్‌కి వెళ్లుటకు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వివోఏల నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి వివోఏల ఆత్మీయ సమ్మేళనంలో డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని జగిత్యాల రూరల్,అర్బన్ మండలాల నుండి అందరూ విఓఏలు వెళ్లడం జరుగుతుందని అన్నారు. జయ, భాగ్యలక్ష్మి, మాధవి, భాగ్య, భవాని,జ్యోతి,హారీక,మాధవి,లత,తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

*జగిత్యాల,ప్రభాతవార్త :*



వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నాడు స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు ఒక వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదోన్నతులు విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఎల్వోసి అందించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన ఎస్.గంగయ్య అనారోగ్యంతో బాధ పడుతూ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలువగా మంత్రి వారి ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని నిమ్స్ ఆసుపత్రి నుండి మంజూరు అయిన రూ.2 లక్షల 5 వేల విలుగవల ఎల్వోసి చెక్కును హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో లబ్దిదారుని కుటుంబ సభ్యులకు అందించారు.

## గాయపడిన వ్యక్తిని పరామర్శించిన వేముల సుభాష్

*బుగ్గారం,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామానికి చెందిన ఇట్ట సతీష్ రెండు రోజుల క్రితం గాయపడి జగిత్యాల హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న విషయం తెలిసి వెంటనే హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్,వెంట రెహ్మత్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ధర్మపురి బిఎస్పీ ఇంచార్జీ నక్క విజయ్

*బుగ్గారం,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ఉపారపు డేనియల్ అనే వ్యక్తి శనివారం రోజున చిన్నాపురం గ్రామ శివారులోని పిల్లిగుట్ట అడవి ప్రాంతంలో ఉరివేసుకొని చనిపోయిన విషయం తెలుసుకున్న బిఎస్పీ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ నక్క విజయ్ మంగళవారం రోజున ఉప్పారపు దానియేల్ కుటుంబ సభ్యులను కలిసి వారికి మనోధైర్యాన్ని అందించి పిల్లల చదువు విషయంలో ఇలాంటి ఇబ్బందులు ఉన్న మేమున్నామని వారికి మనోధైర్యాన్ని నింపారు.గవర్నమెంట్ స్కూల్‌లో కాకుండా ప్రైవేట్ స్కూల్లో చదువుతాను అన్న ఇద్దరు ఆడపిల్లలకు మేమే చదివిస్తామని హామీ ఇచ్చారు.తోణ సహాయంగా రూ.3500/- అందజేశారు.బిఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ చరవాణిలో బాధితుని భార్య పిల్లలతో మాట్లాడి వారికి ఓదార్పు అందించి వారికి మనోధైర్యాన్ని అందించారు.భవిష్యత్తులో పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని అన్ని విధాల మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.నక్క విజయ్‌తో బుగ్గారం మండల అధ్యక్షుడు గజ్జల స్వామి,బుగ్గారం బిఎస్పీ సీనియర్ నాయకులు ఎర్రం లక్ష్మణ్,నక్క రవీంధర్,పెద్దిరాజు,డిఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌విఆర్ సేఫ్టీ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

### ఫైలట్ క్వారీలో ప్రమాదం

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*




ఫేస్ 1 ఫైలెట్ క్వారీలో ఆర్‌విఆర్ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగిందని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యఓఉలు అయిలి శ్రీనివాస్ అన్నారు. రెండు వాల్వోలు ఢీకొట్టుకున్న ప్రమాదంలో ఆపరేటర్‌కు గాయాలు అయ్యారని తెలిపారు. ఆర్‌విఆర్ యాజమాన్యం ఎన్ని సార్లు చెప్పిన వినకపోవడం, సేఫ్టీని పాటించకపోవడం, సేఫ్టీ ఇన్‌స్పెక్షన్ టీం ఎన్నిసార్లు చెప్పిన ఇష్టం వచ్చిన రీతిలో వాహనాలు నడపటం వలన ప్రమాదం జరిగిందని ఆరోపించారు. సేఫ్టీ కమిటీ చెప్పిన నియమాలను పాటించకపోవడం, సేఫ్టీ ఆఫీసర్ సూచనలు గాలికి వదిలివేయడం కారణంగా ఈ ప్రమాదం చోటు చేసకుందని చెప్పారు. దీనికి పూర్తి బాధ్యత ఆర్‌విఆర్ యాజమాన్యమే వహించాలని అన్నారు. ఇకనైనా ఆర్‌విఆర్ తన వైఖరిని మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# మానవత్వాన్ని చాటుకున్న మక్కాన్‌సింగ్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

మానవత్వం చాటుకున్నారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్. గోదావరిఖనిలోని జవహార్ నగర్‌కు చెందిన గొడిశెల తిరుపతి మానస దంపతుల కుమారుడు 3 సంవత్సరాల విహాన్ తేజ్ బోన్ మ్యారో సమస్యతో బాధ పడుతుండటంతో చికిత్స కోసం హైదరాబాద్‌లోని రెయిన్ బో ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. బాలునికి బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ చేస్తేనే బతుకుతాడని, అందుకు గాను 35లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పగా, నిరుపేదలైన తల్లిదండ్రులు దాతల సహయ, సహకారాలతో ఆపరేషన్ చేయించగా, దురదృష్ట వశాత్తు మంగళవారం ఉదయం ఆయన మృతి



చెందాడు. బాలుని తల్లిదండ్రులు వైద్య ఖర్చులన్నింటిని దాతల సహకారంతో చెల్లించినప్పటికీ, ఆసుపత్రి యాజమాన్యం మరో 9లక్షల రూపాయలు అదనంగా కడితేనే బాలుని మృతదేహాన్ని అప్పగిస్తామని చెప్పగా, దిక్కుతోచని స్థితిలో ఉన్న వారు ఆ విషయాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన రెయిన్ బో ఆసుపత్రి యాజ మాన్యంతో మాట్లాడి అదనంగా కట్ట మన్న డబ్బును మాఫీ చేయించారు. అంతే గాకుండా ఆసుపత్రికి సంబం ధించిన అంబులెన్స్‌ను ఉచితంగా ఏర్పాటు చేయించి మృతదేహాన్ని గోదావరిఖనికి తరలించారు. ఈ సందర్భంగా మృతుని తల్లిదండ్రులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మెటుపల్లి వార్త

## రామగుండం సిపిని కలిసిన సింగరేణి జిఎం


గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీక రించిన రెమ రాజేశ్వరీని సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ కమీషనరేట్‌లోని ఆమె ఛాంబర్‌లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా, మొక్క అందజేసి సత్కరించారు. రామగుండం ఏరియాలో విస్తరించున్న సింగరేణి కోల్ మైన్‌ల గురించి సిపికి జిఎం వివరించారు. కోల్ బెల్ట్ ఏరియాలో శాంతి భద్రతల విషయంలో వారి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. వీరితోపాటు సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి ఉన్నారు.

## ఉత్తమ అధికారి మచ్చ్యగిరి నరేందర్‌కు సన్మానం

రామగిరి, జనవరి31, ప్రభాతవార్త



రామగిరి మండలంలోని ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 ప్రాజేక్టు అధికారి మచ్చ్యగిరి నరేందర్ అందుకోనున్నా విషయం తెలిసింది. ఈక్రమంలో ఆయనను టీబీజీకెఎస్ ఆర్జీ3 మాజీ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. వివరాల్లోకి వేళ్ళితే జనవరి 26న కొత్తగూడేంలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సింగరేణి యజమాన్యం నుంచి ఉత్తమ అధికారి అవార్డును అందించారు. ఈక్రమంలో ఆయనను కలిసిన ఆర్జీ3 ఏరియాలోని టీబీజీకెఎస్ ఆర్జీ3 మాజీ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి పుష్పాగుచ్ఛమించారు. ఈసందర్భంగా నాగేల్లి మాట్లాడుతూ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 ప్రాజేక్టు అధికారి మచ్చ్యగిరి నరేందర్ ఓసిపి వీస్తరణ త్వరగా పూర్తి అవ్వడంలో ఆయన చేసి కృషికి అదే విధంగా ఆయన సమర్థవంతమైన విధులకు గుర్తింపుగా ఉత్తమ అధికారి అవార్డు రావడం ఆనందనీయమని మరిన్ని అవార్డులను ఆయనకు రావాలని అంకాక్షించారు. ఈకార్యక్రమంలో టీబీజీకెఎస్ సెంటల్ కమీటీ కార్యదర్శి పింగిలి సంపత్‌రెడ్డి, రెసిడెన్షియల్ కమీటి సభ్యులు బత్తుల రమేష్, శ్రీకాంత్ రావు, తదితరులున్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన గణ తంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ తహ సీల్దార్‌గా ఇబ్ర హీంపట్నం తహసీల్దార్ మహే శ్వర్, ఉత్తమ పంచా యితీ కార్యదర్శిగా ఇబ్ర హీంపట్నం పంచా యితీ కార్యదర్శి చెదలు నారాయణలు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సందర్భంగా ఇబ్రహీంపట్నం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వారిని మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి మాట్లాడుతూ ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దార్ మహేశ్వర్, పంచాయితీ కార్యదర్శి నారా యణలు రాబోయే రోజుల్లో అనేక అవార్డులు అందుకోవాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ, ఉపసర్పంచ్ గూడ రాంరెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి అలిశెట్టి మోహన్, ట్రెజరి గూడ ముత్యంరెడ్డి, ఉపాధ్యక్షుడు జింక శ్రీనివాస్, జాయింట్ సెక్రటరి అనంత్‌రెడ్డి, సభ్యులు రెబ్బటి రాజశేఖర్, గూడ భూమరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ అధ్యక్షతన సర్వసభ్య సాధారణ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో 14వ వార్డు కౌన్సిలర్ మర్రి పోచయ్య మాట్లాడుతూ నల్ల బిల్లులు వసూలు విషయంలో పట్టణ ప్రజలకు అపరాధ రుసుము మినహాయించి వసూలు చేయాలని, పెద్ద చెరువును మిని ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దాలని, పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఇప్పించాలని తెలిపారు. అలాగే 2వ వార్డు కౌన్సిలర్ యాామ రాజయ్య మాట్లాడుతూ వార్డులో కొత్త డ్రైనేజ్ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని, కాలువ మరమ్మత్తులు చేయించాలి తెలిపారు. అలాగే 23వ వార్డు కౌన్సిలర్ ఒజ్జల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజిలు మరమ్మత్తులు చేయించి నల్లా కనెక్షన్ ఇప్పించాలని కోరారు. అలాగే 18వ వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనా మాట్లాడుతూ వార్డులో ఎల్ఐసి కార్యాలయం నుంచి రాజకళామందిర్ థియేటర్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. కాగా సాధారణ సమావేశంలో ప్రవేశపెట్టిన 10అంశాలను కౌన్సిల్ సభ్యులందరూ అంశాల వారీగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మిషన్ భగీరథ అధికారులు, ఇతర శాఖల అధికారులు, మున్సిపల్ ఆధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన సమావేశం

ఎలిగేడు,ప్రభాతవార్త :

సో అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కోశార్ క్లైమేట్ ఇండియా ప్రైవే లిమిటెడ్ వారి సహకారంతో ఫిబ్రవరి 4న 11 గంటలకు ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ రైతు వేదికలో ఒంటిగంటకు ధూళికట్ట రైతు వేదికలో జీవనోపాధి రైతులకు కార్బన్ ఫైనాన్స్ ద్వారా మెరుగైన వ్యవసాయ పద్ధతులు అనే ప్రాజెక్టు కింద సాంప్రదాయ సాగులపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సో అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి పెంబర్తి రాజేశ్వరి తెలిపారు. నీటి యాజమాన్య పద్ధతులతో వరిలో జిహెచ్‌జి ఉద్గారాలను తగ్గించి పరిరక్షణ పద్ధతులపై సేంద్రియ కార్బన్ పునరుద్ధరణ వరి నాటే విధానాలపై రైతులకు అవగాహన కల్పిస్తామని రైతులు పెద్ద ఎత్తున పాల్గొని పంటలపై తమకున్న సందేహాలను అభిప్రాయాలను తెలిపాలని కోరారు.

## ముగిసిన అటల్ బీహర్ వాజ్‌పేయ్ క్రికెట్ టోర్నమెంట్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



బిజెపి యువ నాయకుడు సురభి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి మండలంలోని చింతలపేట గ్రామంలో గత వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న అటల్ బీహరి వాజ్‌పేయ్ క్రికెట్ టోర్నమెంట్‌లో 24టీంలు తలపడగా అద్భుతమైన ప్రతిభను కనబరిచగా వెల్లుల్ల టీం విన్నర్‌గా నిలిచి ట్రోఫితో పాటు రూ.15వేలను మొదటి బహుమతిగా మంగళవారం పొందారు. అలాగే వెంపేట టీం రన్నర్‌గా నిలిచి కప్పుతో పాటు రూ.10వేల నగదును ద్వితీయ బహుమతిగా పొందారు. ఈ మేరకు సురభి నవీన్‌కుమార్ మాట్లాడుతూ క్రీడల ద్వారా స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించుకోవచ్చన్నారు. అలాగే మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంపొందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షుడు పులి సంజీవ్, బద్ద శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి, బిజెవైఎం నాయకులు బత్తుల శ్రీనివాస్, తుకారాం గౌడ్, గుంటుక నాగరాజ్, సురపాక రమేష్, గణేష్, అలిశెట్టి రమేష్, మనోజ్, రాహుల్, విష్ణు, హరీస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు 153 మందికి పరీక్షలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు గ్రామపంచాయతీ ఆవరణంలో మంగళవారం నిర్వహించిన కంటి వెలుగు శిబిరంలో 153 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశామని తెలియదు వైద్యాధికారి నిస్సి కృష్ణ తెలిపారు. 14 మందికి రీడింగ్ అద్దాలను ఇచ్చామన్నారు. ఈ శిబిరంలో క్యాంపు వైద్యాధికారి ఎఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించాలి

-ఆర్డీఓ వినోద్‌కుమార్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మున్సిపల్ వాహనాలతో కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆర్డీఓ వినోద్‌కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని 14వ వార్డు గంగపుత్ర సంఘం, నాలగవ వార్డు అర్బన్ సెంటర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంను మున్సిపల్ కమీషనర్ డి.రాజ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ మేరకు ఆర్డీఓ మాట్లాడుతూ మున్సిపల్ ఆటోల ద్వారా కంటి వెలుగు కార్యక్రమంని ప్రజలకు తెలియజేయాలని వార్డు ఆఫీసర్స్, ఆర్పీలు ఇంటింటికి వెళ్ళి కంటి వెలుగు గురించి ప్రజలకు అవగాహన కల్పించి కంటి వెలుగు సెంటర్లకు తీసుకరావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డా.సందీప్, సీనియర్ ఆసిస్టెంట్ రాజేంధర్, ముజిబ్, ఎఎన్ఎం శారద, సరస్వతి, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ గ్రామసభ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :




మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ వద్ద ఆవరణలో మంగళవారం ఉపాధి హామీ పథకంలో చేసిన పనులపై సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. గత రెండు సం.ల పాటు చేసిన పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీ వివరాలను బిఆర్పీవో వంశీ చదివి వినిపించారు. ఈ సందర్భంగా సర ్పంచ్ నేమూరి లత సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా 81 మంది రైతులు పంట కల్లాలు నిర్మించుకుని జగిత్యాల జిల్లాలోని మొదటి స్థానంలో ఉన్నారాన్నారు.అంతకు ముందు జిల్లా లీగల్ సెల్ అంబుడ్స్ మన్ కృష్ణరెడ్డి సామాజిక తనిఖీ సభని సందర్శించి తనిఖీ సిబ్బందినుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామఉపసర్పంచ్ గూడ రాంరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఏలేటి చిన్నారెడ్డి, ఈసి నవీన్, పంచాయితీ కార్యదర్శి నారాయణ, టిఎ స్రవంతి, ఫీల్డ్ అసిస్టెంట్ తిమ్మని అంజయ్య, వార్డు సభ్యులు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశాలు, సిఎలు, పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రయోజకులుగా ఎదగాలన్నదే మా ఆకాంక్ష

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రాంతంలోని విద్యార్థులు భవిష్యత్తులో ప్రయోజకులుగా ఎదగాలన్నదే మా ఆకాంక్ష అని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో పుట్టలింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వ హించిన మోటివేషన్ పర్సనాలిటీ డెవలప్ మెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మంథని ప్రాంతం గతపాలకుల వైఫల్యాల మూలంగానే వెనుకబడిపోయిందని పెద్దపెద్ద పదవుల్లో ఉండి కూడా మంథని ప్రాంతానికి ఏం చేయలేకపోయారని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరైతే వాటికి భవనాలు తీసుకరావటానికి 50సంవత్సరాలు పట్టిందన్నారు. తాము ఉన్న నాలుగున్నర సంవత్సరాల కాలంలో అనేక కళాశాలలకు పక్కాభవనాలు తీసుకరావటం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలోని బీద విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించాలని ఎంతో మంది తపన పడుతున్నారని ఇక్కడి నుండి పదవుల్లో ఉన్నవారు విద్యార్థులను పట్టించు కోవటం లేదన్నారు. బడుగు బలహీన వర్గా లకు చెందిన వారికి ఎక్కడ అవ కాశం వస్తే అక్కడ వారికి సహాయం చేయటానికి తాను ముందుంటా నని అన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు ఏలాంటి సమస్యలు ఉన్నను తమ దృష్టికి తీసుకరావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువు కుంటున్న వారంత ప్రయోజకులైన మంథని ప్రాంతానికి మంచి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, ప్రిన్స్‌పాల్ సయ్యద్ సలీం, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, రైతుబంధు కన్వీనర్ ఆకుల కిరణ్, ఎంపిపి కొండ శంకర్, నాయకులు పూదరి సత్యనారాయణ,జక్కు రాకేశ్, మంథని లక్ష్మణ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం పట్టణ యూత్ అధ్యక్షుడు ఎండి వాయిద్

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



భారతరాష్ట్ర సమితి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు సుల్తానాబాద్ పట్టణ యూత్ అధ్యక్షుడు ఎండి వాయిద్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధి సుగులంపల్లిలో యూత్ అధ్యక్షుడిగా బెల్ల ప్రశాంత్ ఉపాధ్యక్షుడు వేలం రమేష్ నియమించిన మున్సిపల్ పట్టణ యూత్ అధ్యక్షుడు ఎండి వాయిద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ప్రతివార్డును యూత్ కమిటీలు నియమిస్తామని బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పసేడ్ల సమతసంపత్, బిఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు పాపనీ సురేష్, గుంటి సాగర్, బత్తిని రాజేశం, చెప్పరి సది, జనగాం శంకర్, పాపాని వినోద్, సుంకరి సారయ్య, సందవేని రాజయ్య, దాడి సంజయ్, కనుకుల అశోక్, చొప్పరి అరవింద్, సుంకరి చిన్న సారయ్య, చిట్టవేణి శంకర్, బల్ల అంజి, దాడి రమేష్, బొడ్డు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో మంగళవారం వారి నాట్లను శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకన్న కిరణ్‌లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ వరి నాట్లు త్వరగా వేచిన పోలాల నందు ఎక్కువగా మొగి పురుగు గమనించటం జరిగినది దీని వలన మొవ్వ చనిపోవడం జరుగుతుంది.దీనికి ఎకరానికి క్లోరంట్రిప్రోల్ 60 ఎంఎల్ లేదా క్లోరంత్రిప్రోల్,లాంబ్డా సిహాలోత్రిన్ కలిసి ఉన్న మందు 80 ఎంఎల్ స్ప్రే చేసుకోవలెను లేదా క్లోరంట్రిప్రోల్ గుళికలు 4 కిలోలు ఎకరానికి వేసుకోవాలని,లేదా కార్టప్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రాములు లీటర్ నీటికి కలపవలెను,యూరియా వాడకంను తాత్కాలికంగా నిలిపి ఒకేసారి కాకుండా దపలుగా వేసుకోవాలని ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నూనేటి సంపత్‌యాదవ్,కాల్వశ్రీరాంపూర్ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు,మండల వ్యవసాయ అధికారి నాగార్జున,మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జిన్న రామచంద్రారెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ బోనాల పండుగ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ సిద్దోగం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎల్లమ్మ బోనాల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే సిద్దోగం కార్యక్రమంలో భాగంగా గౌడ సంఘం మహిళలు డప్పుచప్పుళ్లతో ఊరేగించి ఎల్లమ్మ తల్లికి ఇంటికొక బోనాన్ని సమర్పించారు. సిద్దోగం కార్యక్రమంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బైండ్ల వారి నృత్యాలు అలాగే ఎస్సీ సామాజిక సంఘం వారు ఇంటికొక బోనాన్ని మాతమ్మ తల్లికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి న్యాత విజయ జార్జి, గౌడ సంఘం అధ్యక్షులు కొండ లక్ష్మణ్‌గౌడ్, కాసారపు గంగాధర్‌గౌడ్, బుర్ర వెంకట్‌గౌడ్, రవీందర్‌గౌడ్, రామస్వామిగౌడ్, శంకర్‌గౌడ్, పల్లి మల్లేశం, తాళ్లపల్లి కాశీనాథం, కొండ సత్తయ్య, కాసారపు రాములు, గౌతమ్, శ్రావణ్, పల్లి రాజు, ప్రశాంత్, పల్లి రాములు, బొడిగె కాశీనాథం, విక్రుతి ఎల్లయ్య, కొండ రాములు, కాసారపు లక్ష్మీరాజం, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. కాసారపు లక్ష్మీరాజం కుటుంబం ఏడంతస్తుల బోనాన్ని ఎల్లమ్మకు సమర్పించారు. రాత్రి గావుపట్టే కార్యక్రమం, సిద్దుల వేషాలు, నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఐదు రోజుల పాటు సిద్దోగం జరిగింది.

## లోకపేటలో పౌరహక్కుల దినోత్సవం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లోకపేట గ్రామంలో మంగళ వారం పౌరహక్కుల దినో త్సవం నిర్వహించారు. ఈ సంద ర్భంగా తహసీల్దార్ నాగ రాజమ్మ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా కుల వివక్ష చూపిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. అందరూ కలిసిమెలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దేవరనేని ప్రభావతి,ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,సంక్షేమ అధికారి శ్రీనివాస్,ఆర్ఐ శైలజ,ఏఎన్ఎం లత,సెక్రటరీ అభిజిత్,ఆశా కళావతులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణనే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం

**- ఎంపీపీ పడగల మానస**

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని నేరెళ్ల గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ పడగల మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణగా మార్చడానికి సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. కంటి వెలుగును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కంటి పరీక్షలు చేసి మందులతో పాటు కంటి అద్దాలు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల మల్లేష్ యాదవ్, ఎంపిటిసి కళ కృష్ణ, వైద్యాధికారులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం

ఓదెల, ప్రభాత వార్త:



పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఓదెల మండలంలోని పొత్కపల్లిలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో కులవివక్ష ఉందా రెండు గ్లాసుల విధానం ఉందా గుడిలోకి ప్రవేశం ఉందా లేక ఏమైనా వివక్షకు గురవుతున్నారని అని అడుగగా అలాంటి పరిస్థితులు మా గ్రామంలో లేవని, అందరం సోదర భావంతో కలిసి మెలిసి జీవిస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుండి కానిస్టేబుల్ రాజేందర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శనిగరపు రమేష్, శనిగరపు రాములు, రాంచందర్, శంకర్, సారయ్య, రాజయ్య, అంబాల పోచయ్య, గడ్డం కొమురయ్య, ఓదెలు, సలిగంటి వెంకటేష్, చెరుకు శేఖర్, శనిగరపు మధు, మల్లయ్య, బురగాల రాజు, గడ్డం రాజేశం, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన సర్పంచ్

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీలో సర్పంచ్ బైరి శ్రీవాణి రమేష్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్వాల సాయిరాం, కార్యదర్శి సలీం, ఆర్ఐ మధు, వార్డు మెంబర్లు దూస మహేందర్, గ్రామశాఖ అధ్యక్షులు కారంపురి మహేష్, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సాదుల భాసనకర్, తెరాస నాయకులు గాలి సతనయం తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ పరామర్శ, ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రానికి చెందిన రెడ్డి రాజుల మొగిళి, సమ్మయ్య తల్లి రెడ్డి రాజుల కనుకమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ నీల కుమార్, వార్డు సభ్యులు రెడ్డి రాజుల బిక్షపతి, ఒరెం క్రాంతి, రమేష్, రవిలు మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి ని కుటుంబ సభ్యులకు తెలిపి, అంత్యక్రియల ఖర్చు కోసం సర్పంచ్ 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

# విశిష్ట సేవలకు గుర్తింపు ఉంటుంది

## ఆర్డీవో ఆర్‌డి మాధురి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఉద్యోగుల విశిష్ట సేవలకు గుర్తింపు ఉంటుందని జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్‌డి మాధురి అన్నారు.మంగళవారం జిల్లా రెవెన్యూ భవన్‌లో ఆర్డీవో కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా సిరికొండ శంకర్ పదవి విరమణ ఆత్మీయ సన్మానమహోత్సవం నిర్వహించారు.ఆర్డీవో,తహశీల్దార్లు,రెవెన్యూ సిబ్బంది, రెవెన్యూ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శంకర్‌ను ఘనంగా మెమోంటోలు, వివిధ కానుకలతో సన్మానించారు.ఈ సందర్బంగా ఆర్డీవో మాట్లాడుతూ వృత్తిపట్ల నిబద్దతో పనిచేసిన శంకర్ సేవలను కొనియాడారు.ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎండి వకీల్ మాట్లాడుతూ శంకర్ వృత్తికి అంకిత సేవలు అందించి అధికారు మన్ననలు పొందారని,సౌమ్యుడని పేర్కొంటూ ట్రెసా జిల్లా తరపున మెమోంటో అందజేశారు. తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ పెన్షనర్స్‌కు ప్రతినెలా ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ అంటూ ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని,అలాగే ఉద్యోగులకు ఆదాయపు పన్ను పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.పెన్షనర్లకు తమ అసోసియేషన్ వినతి మేరకు ప్రత్యేక డైరెక్టోరేట్ ఏర్పాటుకు అంగీకరించిన సిఎం కెసిఆర్‌కు తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య తరుపున కృతజ్ఞతలు తెలిపారు. శంకర్‌కు తమ అసోసి యేషన్‌లో సభ్యత్వం కార్డు అంద జేశారు. ఆర్డీవో కార్యాలయం ఎఓ రాజ్ మనోహార్‌రెడ్డి వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్ర మంలో తహ శీల్దార్లు రవీంధర్,నవీన్,డిటిలు వినయ్ సాగర్, తిరుమల రావు,కృష్ణ,టీ పెన్షనర్స్ జిల్లా కోశాది .కారి గౌరిశెట్టి విశ్వనాథం, చరణ్, హరీష్‌రావు, కుమార స్వామి, లక్ష్మినారాయణ, అజీమ్, నీత, అర్చన, పద్మజ, శబానా,రెవెన్యూ సిబ్బంది, ఆపీస్ సబార్డినేట్లు, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

## సాగులో ఉన్నా.. పట్టా ఇవ్వరా..!

**-అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకుంటలేరు**

**-భూమి ఇప్పించాలని కుటుంబ సభ్యులతో రోడ్డు పై బైఠాయింపు**

**-ఎస్ఐ రమాకాంత్ హామీతో దర్నా విరమణ**

కోనరావుపేట,ప్రభాతవార్త



45 ఏళ్ల కిందట రద్దు బదలైనా భూమిని తమకు పట్టా చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోకపోవడంతో ఓ బాధితుడు తన కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డు పై బైఠాయించిన నిరసన వ్యక్తం చేశాడు. ఈ ఘటన కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుని వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎక్కల్‌దేవి శివయ్య, అదే గ్రామానికి చెందిన నాగసముద్రం మల్లేశంలు 45 ఏళ్ల క్రితం తమ భూములను ఒకరినొకరు రద్దు బదలు చేసుకోని భూములను సాగు చేసుకుంటున్నారు. కొన్నేళ్లుగా బాగానే ఉన్నప్పటికి శివయ్య కొడుకు నాగయ్య అన్యాయంగా తమ భూమిని పట్టా చేసుకోని ఇబ్బందులుకు గురిచేస్తున్నాడు. తన బాధలను భరించలేక మల్లేశం తన కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ పంచాయతీ వద్ద రోడ్డు పై దర్నాకు పాల్పడ్డాడు. ఎక్కల్ దేవి నాగయ్య గత కొన్నేళ్ల నుండి మమ్మల్ని మా భూమిలో సాగు చేసుకోనియకుండా, మా పంటలను ధ్వంసం చేస్తున్నాడని బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. కొన్నేళ్లుగా అధికారుల చుట్టూ తిరిగినా, అధికారులు మొఖా పైకి వచ్చి విచారణ చేపట్టినా మా భూమిని మాకు పట్టా చేయడం లేదని బాధిత కుటుంబ సభ్యులు రోధించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, కబ్జాలో ఉన్న మా భూమిని మాకు పట్టా చేయాలని వారు కోరారు.సుమారు గంటకు పై గా రోడ్డు పై బైఠాయించడంతో వాహనాలు ఎక్కడిక్కడే నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ రమాకాంత్ సంఘటన స్థలానికి చేరుకోని రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో మల్లేశం కుటుంబ సభ్యులు ధర్నా విరమించారు.

## మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా కోల విజయ్ గౌడ్ నియామకం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా కోల విజయ్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ముత్తారం మండలంలో కాంగ్రెస్ పార్టీని సోషల్ మీడియా ద్వారా మరింత బలోపేతం చేసేలా పని చేయాలని ఆయనకు సూచించారు. తనను నియమించినందుకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, యువ నేత శ్రీనుబాబుకు, సహకరించిన ముత్తారం మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందంకు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీకి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్యతోపాటు పలువురికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## మంత్రి కెటిఆర్‌ను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



దావోస్ పర్యటనలో రూ.21 వేల కోట్లు పెట్టుబడులు తెలంగాణ రాష్ట్రానికి సాధించడంలో విజయం సాధించి పర్యటన ముగించుకొని మొదటిసారిగా కరీంనగర్‌కి విచ్చేసిన ఐటి పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## తెలంగాణ సిఎస్ శాంతికుమారిని కలిసిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ సిఎస్ శాంతి కుమారిని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సిఎస్‌గా ఇటీవల బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శాంతి కుమారిని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిసి మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## హెల్మెట్ ధారణ, ప్రాణానికి రక్షణ

**- బిఆర్‌ఎస్ యూత్ నాయకుడికి హెల్మెట్ అందించిన రూరల్ సీఐ ఉపేందర్**

తంగళపల్లి, ప్రభాతవార్త :



ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం వలన అనుకోకుండా రోడ్డు ప్రమాదానికి గురైతే ప్రాణాపాయం నుండి బయటపడవచ్చని రూరల్ సీఐ ఉపేందర్ పేర్కొన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన తంగళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ యూత్ నాయకుడు పన్యాల శ్రీనివాస్‌రెడ్డికి రూరల్ సీఐ ఉపేందర్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో హెల్మెట్ బహుమతిగా అందజేశారు. వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రాణాలు చాలా విలువైనవని, జరగరాని సంఘటన ఏదైనా జరిగితే కుటుంబాలు రోడ్డునపడతాయని అందువల్ల ప్రతిఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా సీఐకి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్యాం కృపాకర్‌కు వైద్యరత్న అవార్డు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యాప్తంగా ఫిజియోథెరపిస్టులుగా సేవలందిస్తున్న పలువురు డాక్టర్లకు రాష్ట్ర ఫిజియోథెరపిస్టు వెల్ఫేర్ అసోసియేషన్,ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నే షనల్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సికింద్రాబాద్ కిమ్స్ సన్‌సైన్ ఆసుపత్రిలోని శాంతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులను అందజేశారు.ఇందులో భాగంగా జిల్లాకు చెందిన పిజియో థెరపిస్టు శ్యాం కృపాకర్ చేసిన సేవలకు గుర్తింపుగా జస్టిస్ రజని చేతుల మీదుగా వైద్యరత్న అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా శ్యాం కృపాకర్ మాట్లాడుతూ అవార్డు అందుకున్నందుకు ఆనందంగా ఉందని,చేసిన సేవకు గుర్తింపు లభించిందని సంతోషం వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో ఫార్ట్స్ క్లబ్ ఇంటర్నేషల్ అధ్యక్షులు కృష్ణారెడ్డి,డాక్టర్లు పాల్గొన్నారు.కాగా పిజియో థెరపిస్టు శ్యాం కృపాకర్‌కు వైద్యరత్న అవార్డు లభించడం పట్ల అతని సన్నిహితులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి కెటిఆర్‌ను కలిసిన మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హుజురాబాద్ పర్యటనలో భాగంగా మంగళవారం కరీంనగర్ జిల్లాకు చేరుకున్న పురపాలక,ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.

## కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దాసరి రాజలింగు నియామకం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దాసరి రాజలింగును నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి ఎం.రఘునందన్ రావు మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. వైస్ చైర్మన్‌గా గుర్రం లక్మల్లు, సభ్యులుగా పెండ్లి నారాయణ, వొడ్నాల రాజు, ఇల్లెందుల అశోక్, పుష్ప చంద్రమౌళి, కురాకుల ఓదెలు, సుంకరి మహేందర్, బేడ సంపత్, అనవేన వేణు, బొల్లంపల్లి రమేష్, మైదం స్వప్న, కోలేటి సత్తయ్య, వంగల లింగారెడ్డి, కమాన్‌పూర్ పిఏసిఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, పెద్దపల్లి ఎడిఓ, కమాన్‌పూర్ సర్పంచ్‌లను సభ్యులుగా నియమించారు. కాగా తనను నియమించినందుకు సిఎం కెసిఆర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు రాజలింగు కృతజ్ఞతలు తెలిపారు.

## అంటరాని తనం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త.

పౌర హక్కుల దినోత్సవంలో భాగంగా ముత్తారం మండల కేంద్రంలో అంటరాని తనం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజిరెడ్డి అంటరాని తనం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గిర్దవార్, పోలీస్ సిబ్బంది, పంచాయతీ, విద్యా శాఖ అధికారులు, విఆర్ఎలు, దళిత నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అసమర్ధ పాలనతో ప్రజలకు కష్టాలు

- అసమర్ధత కప్పి పుచ్చుకునేందుకు ఏసిడి చార్జీలు
- అధికారుల నిర్లక్ష్యంతో పేదలపై భారం
- ప్రభుత్వం రూ.20 వేల కోట్ల బకాయిలు చెల్లించలేక
- ప్రజలపై భారం మోపుతోంది
- సిఎండి చైర్మన్‌గా కొనసాగే నైతిక హక్కు ప్రభాకర్‌రావుకు లేదు.
- ఉత్తర తెలంగాణపై ఎందుకీ వివక్ష....?
- కేవలం ఉత్తర తెలంగాణలోనే ఏసిడి చార్జీలు
- ఎందుకు వసూలు చేస్తున్నారని నిలదీత
- యాదాద్రి విద్యుత్ ప్లాంట్‌తో ప్రజలపై రూ.40 వేల కోట్ల భారం
- తెలంగాణ ప్రజల హక్కులు పరిరక్షించలేని అసమర్థ సిఎం కెసిఆర్
- విద్యుత్ ఎస్ఈ కార్యాలయం వద్ద ధర్నా....
- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ప్రభుత్వ అసమర్ధ పాలనతో ప్రజలకు తీవ్ర కష్టాలు పడుతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. విద్యుత్ వినియోగదారుల నుండి అదనపు వినియోగం డిపాజిట్ పేరిట వసూలు చేస్తున్న చార్జీలను ఉపసంహరించుకోవాలని, వ్యవసాయానికి నిర్ణీత వేళల్లో విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంధిరాభవన్ నుండి ర్యాలీగా తరలివెళ్లి విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ముందు ధర్నా చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ఎదుట పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో రైతులు, విద్యుత్ వినియోగదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. స్థానిక ఇందిరాభవన్ నుండి బైక్ ర్యాలీతో జగిత్యాల, రాయికల్, సారంగాపూర్, బీర్‌పూర్, ధర్మపురి, బుగ్గారం మండలాల నుండి తరలివచ్చిన వందలాది మంది రైతులు, నాయకులు రోడ్డుపై బైఠాయించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 24 గంటల కరెంటు ఇస్తున్నామంటు కల్లబొల్లి మాటలు చెబుతూ రైతులను మభ్యపెడుతున్నారని కరెంట్ ఎప్పుడూ వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయానికి నిర్థిష్ట విద్యుత్ సరఫరా వేళలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ....:** సెక్యూరిటీ డిపాజిట్ ఇచ్చిన తర్వాతే విద్యుత్ మీటర్ తీసుకుంటున్నారని, అదనపు లోడ్ డెవలప్మెంట్ చార్జీలు ఇప్పటికే వసూలు చేశారని, ఏసిడి చార్జీలు కేవలం పరిశ్రమలు, గృహాలు 300 యూనిట్లకు పైగా వినియోగిస్తే ఏసిడి చెల్లించేవారన్నారు. 300 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వారు నిరుపేదలు, బలహీన వర్గాల ప్రజలేనని, విద్యుత్ శాఖ అసమర్ధతతో నష్టాలు పూడ్చుకోవాలని ఏసిడి చార్జీలు తెరపైకి తెచ్చారని ఆరోపించారు. మొన్నటి వరకు 24 గంటలు కరెంట్ ఇస్తున్నామని చెప్పి, ఇప్పుడు వ్యవసాయానికి కరెంట్ ఇస్తేభారం పడుతుందని ప్రభాకర్‌రావు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఎద్దేవా చేశారు. 24 గంటల ఇస్తున్నాం అని పాట పాడుతుంది మీరుకాదా అని అధికార ఎమ్మెల్యేలను ప్రశ్నించారు. వ్యవసాయ విద్యుత్ సరఫరాతో నష్టాలతో కూరుకుపోవడానికి సిఎం కెసిఆర్ బాధ్యత కాదా అని ప్రశ్నించారు. రైతులకు భరోసా కల్పించేందుకు కాంగ్రెస్ పాలనలో సిఎం వైఎస్సార్ ఉచిత విద్యుత్ అందించారని గుర్తు చేశారు. విధానపరమైన లోపాలతో విద్యుత్ సంస్థలు నష్టాల ఊబిలో కూరుకుపోవడానికి కారణమైన చైర్మన్ ప్రభాకర్‌రావు చైర్మన్‌గా కొనసాగే నైతిక హక్కు లేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు రూ.20 వేల కోట్లు బకాయిలు ఉందన్నారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించలేక నిరుపేదలపై భారం వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసిడి చార్జీలు కేవలం ఉత్తర తెలంగాణ ప్రజలపై భారం వేయడం ఎందుకని నిలదీశారు. ఇక్కడి ప్రజలు తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొనలేదా తెలంగాణ బిడ్డలం కాదా ఎందుకీ వివక్ష అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నిలదీశారు.

**ఏసిడి చార్జీలు రద్దు చేయాలి...:** మంత్రి గంగుల కమలాకర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ ఏం చేస్తున్నారు, మంత్రిగా కొనసాగే నైతికహక్కు ఉందా అని ప్రశ్నించారు. ఇది ఏసిడి చార్జీలు కాదు కెసిఆర్ జుట్టు పన్ను ప్రభుత్వం, అధికారుల అసమర్ధత కప్పిపుచ్చుకునేందుకు ఎసిడి చార్జీలు వేస్తున్నారని వినియోగదారులు చెల్లించవద్దని పిలుపునిచ్చారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో యూపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తెలంగాణలో విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పరిగణలోకి తీసుకొని అధికశాతం కేటాయించారన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో 4000 మెగావాట్ల విద్యుత్ ఉపయోగించుకునే అవకాశం కల్పించే అవకాశం ఉన్నా సిఎం చొరవ చూపకపోవడంతో ప్రైవేట్ సంస్థల నుండి 40 శాతం విద్యుత్ కొనుగోలు చేస్తున్నారని అన్నారు. కమిషన్ల కక్కుర్తి కోసం యాదాద్రిలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసి, ప్రజలపై రూ.40 వేల కోట్ల భారం వేశారని ఆరోపించారు. ఎలక్ట్రిసిటీ రెగ్యూలేటరీ చైర్మన్ ప్రజల పక్షం వహించాల్సి ఉండగా ప్రభుత్వం వహిస్తున్న చైర్మన్ పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు.





# పదవి విరమణ సహజం

- పదవిలో ఉన్నప్పుడు తను చేసిన సేవలే చిరస్థాయిగా గుర్తింపు
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ఉద్యోగులు పదవి విరమణ పొందడం సహజమని తన పదవిలో ఉన్నప్పుడు చేసిన సేవలు శిరస్థాయిగా గుర్తింపు ఉంటాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల అర్బన్ ఎంపిడివో, కార్యాలయంలో మంగళవారం ఎంపిడివో స్వరూప రాణి, శ్యామ్ సుందర్‌రావు పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో భారతదేశంలో 2వ స్థానం రావడం అధికారులు, ప్రజాప్రతినిధులకు గర్వకారణమని అన్నారు. గతంలో కన్నా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పని ఒత్తిడి పెరిగినా ప్రభుత్వ పథకాల అమలు పట్ల సంతృప్తి కూడా ఉందని అన్నారు. పదవి విరమణ అనంతరం వారి జీవితం ప్రశాంతంగా, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు ములాసపు లక్ష్మి, రాజేంద్రప్రసాద్, జెడ్పిటిసి మహేష్, ఎంపిడివో సంఘం అధ్యక్షులు ప్రవీణ్, సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఎంపిటిసి మల్లారెడ్డి, సర్పంచులు స్వప్న రాజేశ్వరరెడ్డి, ప్రభాకర్, జయ, లక్ష్మణ్‌రావు, ఎంపిడివో రాజేశ్వరి, డిఈ రాజేశ్వర్, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీ, విద్యార్థులకు టాస్క్‌ఫోర్స్, షీటీం బృందం అవగాహన



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మహిళల పట్ల జరుగుతున్న మోసాలు, వేధింపులు, అదేవిధంగా సైబర్ క్రైమ్ నేరాల వల్ల ప్రజలు ఎలా మోసపోతున్నారనే అంశాలపై రామగుండం పోలీస్ కమీషనరేట్‌కు చెందిన టాస్క్‌ఫోర్స్, షీటం ఇన్‌ఛార్జిలు గోదావరిఖని మార్కండేయకాలనీలోని గాంధీ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. టాస్క్‌ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, షీటీం ఇన్‌ఛార్జి సురేష్, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణంలోని 18వ వార్డులో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మంగళవారం కమిషనర్ అన్వేష్, కౌన్సిలర్ కొండ పావని నర్సయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోలేని పేద మధ్యతరగతి ప్రజల గురించి ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ముందుకు తీసుకురావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు సూచనలతో పలు వార్డులలో సెంటర్లు ఏర్పాటు చేసుకొని ప్రజల వద్దకే వెళ్లి వారిని సెంటర్ వద్ద తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయడం జరిగిందని, పట్టణంలో దాదాపు నాలుగు ఐదు వార్డులలో ప్రజలకు కంటి పరీక్షలు చేయడం పూర్తయిందని, వార్డులలో ప్రజల నుండి మంచి స్పందన లభించిందన్నారు. ప్రతిఒక్క వార్డులో ఐదు రోజుల పాటు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికి కంటి పరీక్షలు చేయడం జరుగుతుందని, అవసరమైన వారికి అద్దాలు, మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, ఆర్పీలు తదితరులు ఉన్నారు.



# విద్యారంగ సమస్యలు పట్టని తెలంగాణ ప్రభుత్వం

- కోనరావుపేటలో ప్రభుత్వ డిగ్రీ ఏర్పాటు చేయాలని బీజేపీ దీక్ష
- మండలంలో కనిపించని అభివృద్ధి
- బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

**కోనరావుపేట,ప్రభాతవార్త:** విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనీ బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ విమర్శించారు. మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలనీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు, మండల అధ్యక్షుడు రామచంద్రంలు చేపట్టిన ఒక్కరోజు నిరాహార దీక్షలో రామకృష్ణతో పాటు ఉమ్మడి కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ పాల్గొని, దీక్షకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి మండలానికి విచ్చేసినప్పుడు డిగ్రీ కాలేజీ ఏర్పాటుతో పాటు జూనియర్ కాలేజీకి ప్రహారీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారని అన్నారు. ఏళ్లు గడిచినప్పటికి ఇంత వరకు ఇచ్చిన హామీ నేరవేర్చడంలో విఫలమైయ్యారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్‌లకు ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ప్రజలు గుర్తుకు వస్తారని అన్నారు. మంత్రి కేటీఆర్ వేములవాడ నియోజకవర్గంతో పాటు కోనరావుపేట మండలం పైనా కూడా చిన్నచూపు చేస్తున్నారని ఆరోపించారు. ఆ పార్టీ స్టేట్ లీడర్ ఎర్రం మహేష్ కాలేజీ కోసం దీక్ష చేస్తున్న నాయకులకు నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు. ఇప్పటికైనా అధికార పార్టీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే కోనరావుపేట మండల కేంద్రంలో డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలనీ, లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ, మాజీ జడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ, మండల నాయకులు తిరుపతి, రవి, దేవరాజు, సురేష్, రాజు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# తలలు ఊపడం కాదు-పనులు చేయండి

**మిషన్ భగీరథ అధికారులపై ఎంపిపి కోల జమున అసహనం**

**మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలు విన్నవించిన పట్టించుకోని అధికారులు**



సారంగాపూర్,(ప్రభాతవార్త):

తలలు ఊపడం కాదు ప్రజాప్రతినిధులు విన్నవించిన సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఉద్దేశించి ఎంపిపి కోల జమున శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కోల జమున అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెడ్పిటిసి మెడిపల్లి మనోహర్‌రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా సభ్యులు పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. ఆయా గ్రామాల్లో మిషన్ భగీరథ పనులు అసంపూర్తిగా ఉన్నాయని నల్లలు బిగించలేదని, పైప్‌లైన్ సరిగ్గా లేదని, లీకులు ఉన్నాయని, గేట్‌వాల్‌లపై మూతలు ఏర్పాటు చేయ లేదని పలువురు ప్రజాప్రతినిధులు సుధాకర్ రావు, లావణ్య రాథోడ్, రామారావ్ ,రమణరావు, రమేష్, రాజేంధర్‌రెడ్డి పలువురు సమస్యలు విన్నవించారు. ఈ విషయంపై ఎంపిపి కల్పించుకొని సమస్యల పరిష్కారంలో మిషన్ భగీరథ పనుల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. త్రీఫేజ్ కరెంటు ఏ వేలలో వస్తుందో తెలియడం లేదని వ్యవసా యానికి కరెంటు సరఫరా వేలలు తెలియజేయాలని ప్రజా ప్రతి నిధులు విద్యుత్ అధి కారులను కోరారు. పోచంపేట్ కొత్తగా రేషన్ డీలర్ షాప్‌ను ఏర్పాటులో జాప్యం జరుగు తుందని గ్రామ సర్పంచ్ పల్లికొండ రమేష్ అధికారులను కోరారు. పలువురు సభ్యులు ఆయా గ్రామాల సమస్యలను సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మల్లా రెడ్డి, వైస్ ఎంపిపి సొల్లు సురేందర్, కో ఆప్షన్ సభ్యులు అమీర్, మండల సభ్యులు ఏలేటి మమత, లక్ష్మీప్రసన్న మాల, సింగిల్ విండో చైర్మన్లు గురునాతం మల్లారెడ్డి, నరసింహారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరంగం సృష్టించిన ఇద్దరిపై కేసు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త):

గోదావరిఖనిలో సోమవారం రౌడీ షీటర్ మంథని సుమన్ శవ యాత్రలో తల్వార్‌లతో వీరంగం సృష్టించిన ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసినటుల గోదావరిఖని వన్‌టౌన్ సిఐలు రమేష్‌బాబు, ప్రసాద్ రావు తెలిపారు. అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఎండి.జాకీర్, రాంనగర్‌కు చెందిన మారంగుల రమేష్‌లపై కేసు నమోదు చేయగా, రమేష్‌ను పట్టుకొని రిమాండ్‌కు పంపినట్లు, ఎండి.జాకీర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

## సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం

పెద్దపల్లి, (ప్రభాతవార్త):



విడతల వారీగా పెట్టుబడి సాయంగా రైతు బంధు రైతు ఖాతాల్లో జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కేంద్రంలోని రంగంపల్లి వ్యవసాయ క్షేత్రంలో మండల రైతు బంధు సభ్యులు గండు రంగయ్య ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చిత్ర పటాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చింతల రఘుపతి, పూదరి మల్లయ్య, వైద రమేష్, రాజయ్య, గండు మోహన్, రాజేశ్వర్ రావు, మహిళా రైతులున్నారు.

## గీత జ్ఞానం ద్వారా మోక్షం పొందాలి

ముత్తారం, (ప్రభాతవార్త):



దేవున్ని పూజించడమే కాకుండా ఆయన అందించిన గీత జ్ఞానం ద్వారా కర్మ విధానం తెలుసుకొని యోగం ఆచరించి మోక్షం పొందాలని త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి గుండెపూడి కమిటీ అధ్యక్షుడు కుమార్ అన్నారు. రథ సప్తమి, యోగి వేమన జయంతిని పురస్కరించుకొని మంగళవారం ముత్తారం మండలంలోని సర్వారం గ్రామంలో నిగూఢ తత్వార్థ బోధిని, త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారం నిర్వహించారు. నిగూఢ తత్వార్థ బోధిని, త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథములపై ఈ సందర్భంగా ఇంటింటా పరిచయం చేశారు. కార్యక్రమంలో రామ్మూర్తి, అనిల్, చంద్రయ్య, గణేష్, సులోచన, అనిత, శైలజ, సుజాత, హేమలత, మమత తదితరులున్నారు.

# 24గంటల విద్యుత్ ఉత్తమాటేనా

**- బిజెపి నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి**

పెద్దపల్లి, (ప్రభాతవార్త):

వ్యవసాయానికి 24గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా, క్షేత్ర స్థాయిలో మాత్రం దానికి భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయని బిజెపి నాయకుడు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి విమ ర్శించారు. జిల్లాలో త్రిఫేజ్ విద్యుత్ సరఫరా అంతరాయంపై మంగళవారం పెద్దపల్లిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ సరఫరా ఉత్తమాటేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే దేశమంతా ఉచిత విద్యుత్, రైతు బంధు పథకాలు అమలు చేస్తామని అసత్య ప్రచారాలు చేసుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం చెబుతున్న దానికి చేసే దానికి పొంతన లేకుండా ఉందని, విద్యుత్ సరఫరాలో తీవ్ర అంత రాయం కలుగు తుండటంతో అన్న దాతలు ఆందోళనకు గురవు తున్నారని అన్నారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఇంత జరుగుతున్న స్థానిక అధికార ఎమ్మెల్యే అన్నదాతల సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. వేసవి ప్రారంభానికి ముందే పరిస్థితులు ఇలా ఉంటే వేసవిలో మరెన్ని ఇబ్బందులు ఎదురవు తాయో నని అన్నారు. విద్యుత్ కోతలపై ఇప్పటికైనా అధికార ఎమ్మెల్యే



అన్నదాతలు, ప్రతిపక్షాలు రోడెక్కి ఆందోళనలు చేపట్టకముందే త్రీఫేస్ విద్యుత్ సరఫరా జరిగేలా చొరవ చూపాలని, లేకుంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు కట్కూరి సత్య నారాయణ రెడ్డి, మోలుగూరి రాజవీరు, మోర మనోహర్, లింగంపల్లి కరుణాకర్, సయ్యద్ ఫయాజ్, వునుకొండ భూమయ్య, ఐద తిరుపతి, గంగుల సతీష్, మొసంపల్లి శ్రీధర్, రవితేజ తదితరులున్నారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

**- మాజీ ఎమ్మెల్యే చింత కుంట విజయరమణా రావు**

పెద్దపల్లి, (ప్రభాతవార్త):



కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే చింత కుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 15, 16, 17 వార్డుల్లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్ర మాన్ని మంగళవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం ద్వారా తన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులకు వివరించి పరిష్కరి స్తానని, పరిష్కారం జరుగపోతే ఆందోళనలు చేపడుతామని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గం జిల్లా కేంద్రంగా ఏర్పాటు జరిగినప్పటికీ అభివృద్ది ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని, కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ది తప్పక ఇక్కడ కొత్తగా జరిగిందేమి లేదని, సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు నెతట్ల స్వరూప కుమార్, నూగిల్ల మల్లయ్య, గంగుల భారతి వెంకటేష్, నాంసాని శ్రీనివాస్, తోట ప్రత్యూష, లచ్చయ్య, భూతగడ్డ సంపత్, భూషణవేణ సురేష్ గౌడ్, తాండూరి శ్రీనివాస్, తూముల సుభాష్ తదితరులున్నారు.

## లింగంపేట రామాలయంలో దొంగతనం

చందుర్తి, (ప్రభాతవార్త):

చందుర్తి మండలం లింగంపేట సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు హుండీని పగులగొట్టి నగదును అపహరించారు. వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ఆలయంలో దొంగతనం జరగడంతో గ్రామస్తులు జంకుతున్నారు. దొంగతనం సంఘటనపై పోలీసులు విచారణ నిర్వహిస్తున్నారు.

# ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

వేములవాడ, (ప్రభాతవార్త):

ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని, ప్రతి గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులే ప్రధాన పాత్ర పోషించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాంపెల్లి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లి కనకయ్య ఆధ్వర్యంలో 11 గ్రామాలకు గ్రామశాఖ అధ్యక్షుల నియామకంతో పాటు సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ పండుగ పర్వ రాములును, మండల బిసి సెల్ అధ్యక్షులుగా బోనాల రమేష్‌ను నియ మించారు. ఆరెపల్లి గ్రామశాఖ అధ్యక్షుడుగా ఇటిక్యాల వెంకటేష్, సంకెపల్లి గ్రామశాఖ అధ్యక్షుడుగా మారవేని రాజ్ కుమార్ యాదవ్, రుద్రవరం గ్రామశాఖ అధ్యక్షుడుగా తాడెం శ్రీనివాస్, అనుపురం గ్రామశాఖ అధ్యక్షుడుగా చిట్ల మహేష్, కొడుముంజ గ్రామశాఖ అధ్యక్షుడుగా చిగుర్ల పర్శరాములు, శాభాష్‌పల్లి గ్రామశాఖ అధ్యక్షుడుగా ఇమ్మడోజు స్వామి, చింతల్‌ఠానా గ్రామశాఖ అధ్యక్షుడుగా ఎర్రం దేవరాజ్, మారుపాక గ్రామశాఖ అధ్యక్షుడుగా ముడికె నరేష్, గుర్రంవా నిపల్లె గ్రామశాఖ అధ్య క్షుడుగా చలువాల శంక రయ్య, చీర్లవంచ గ్రామ శాఖ అధ్యక్షుడుగా ఈర్నాల గణేష్, చంద్రగిరి గ్రామ శాఖ అధ్యక్షుడుగా సందెల సతీష్‌లను నియ మించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్, పండుగ ప్రదీప్, శాభాష్‌పల్లి సర్పంచ్ వనపట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎర్రం ఆగయ్య, జిల్లా కార్యదర్శులు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శేర్ల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కత్తి కనకయ్య, అంబుల చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్యం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాయ మల్లయ్య, ఎడ్ల నరేందర్, అల్వాల రాజు, లింగంపల్లి సింగరయ్య, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి వంగ సాయి, బిసి సెల్, ఎస్సీ సెల్, మైనారిటీ సెల్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాధిత వీఆర్ఏ కుటుంబానికి రెవెన్యూ ఉద్యోగుల ఆర్థికసాయం

**తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామ వీఆర్ఏ కుమారుడికి శుక్రవారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో హైదరాబాద్‌లోని డెక్కన్ ఆస్పత్రికి తరలించారు. ఇట్టి విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది సదరు పేదరికంలో ఉన్న వీఆర్ఏ ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిపై చలించిన ఉద్యోగులు ఆర్థిక సాయం చేయాలని తలచిన ట్రేసా కరీంనగర్ అధ్యక్షులు వెంకటరెడ్డి, (తహశీల్దార్ రూరల్ కరీంనగర్), విజయ్‌కుమార్ (నాయబ్ తహశీల్దార్ కరీంనగర్, జనరల్ సెక్రటరీ) రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్ (తహశీల్దార్ రామడుగు)లతో పాటుగా రెవెన్యూ ఉద్యోగులు ఇచ్చిన మొత్తం విరాళాలు రూ: 50,000 సేకరించి బాధిత వీఆర్ఏ కుటుంబానికి మంగళవారం రోజున చిగురుమామిడి మండల తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్ చేతుల మీదుగా అందజేశారు. వీఆర్ఏ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ట్రేసా కరీంనగర్ గారికి, రెవెన్యూ ఉద్యోగులకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్, ఆర్ఐలు శైలజ, రాజు, వీఆర్ఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి డైరెక్టర్లుగా నియమితులైన జి.వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్‌వికె శ్రీనివాస్ రావులకు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో వారిని కలిసి పూలబొకే అందజేసి నూతనంగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు చెప్పారు. నూతన డైరెక్టర్లు జి.వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్‌వికె శ్రీనివాస్ రావుల సారథ్యంలో సింగరేణి మంచి లాభాలలో నడవాలని ఆకాంక్షించారు. వారు కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేయాలని కోరారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం, నిత్యవసర సరుకుల అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ హనుమాన్‌నగర్‌కు చెందిన మేడిపల్లి పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఏ వన్ డెకరేషన్ నిర్వాహకులు దేవునిపల్లి చక్రపాణి, సురేందర్‌లు వారి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆకుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో సొన్నాయిల మంగలి మణెమ్మ, మారం కుమార్, గూడెల్లి పూర్ణ చందర్, ఇమ్రాన్, అభయ్, సిద్ధు తదితరులున్నారు.

## తాడిచర్ల ఓసిపి వద్ద గుడిని సందర్శించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



తాడిచర్ల ఓసిపి 1 ప్రాజెక్ట్‌లోని ఎఎంఆర్ కంపెనీ ఎండి.మహేశ్వర్ రెడ్డి స్వయంగా గుడి నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. ఈ మేరకు ఆయన ఆహ్వానంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మంగళవారం గుడిని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఎఎంఆర్ కంపెనీ ఎండి.మహేశ్వర్ రెడ్డి దంపతులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి యుగేందర్, ఎండి.ఆసిఫ్ పాషా, అనుమ సత్యనారాయణ, ఈదునూరి హరిప్రసాద్, సింగం కిరణ్ గౌడ్, తిరుపతి రెడ్డి, ఎండి.యూనిస్, గజ్జల నారాయణ, అల్లి శంకర్ రాజ్, అష్రఫ్ ఖాన్, సాయి, అక్షయ్, సంతు, హర్షవర్ధన్, కరణ్, శ్రవణ్ కుమార్, రేశ్వంత్, సందీప్ తదితరులున్నారు.

## కేటీఆర్ సభకు భారీగా తరలి వెళ్ళిన జనం

వీణవంక, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో మంగళవారం జరిగిన ఐటి, పురపాలక శాఖ మంత్రి తారక రామారావు సభకు వీణవంక మండలంలోని 26 గ్రామ పంచాయతీల నుండి సుమారు 6వేల మంది తరలివెళ్లిన్నట్లు ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డిలు తెలిపారు. దీంతో సభ విజయవంతం కావడం జరిగిందన్నారు.

## ఫిబ్రవరి 5న జాకబ్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా స్మారక సభ

గోదావరిఖని, ప్రభాతవార్త.



అమరజీవి, ప్రజా కళాకారుడు జాకబ్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఫిబ్రవరి 5న గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో స్మారక సభ నిర్వహించడం జరుగుతుందని నాయకులు కె.స్వామి, కన్నం లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా, గౌరవ అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఎన్‌సిడబ్ల్యూయు అధ్యక్షులు వై.గట్టయ్య, బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్యతోపాటు పలువురు హాజరువతారని తెలిపారు. సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ఇనుముల రాజమౌళి, ఎజ్జ రాజయ్య, గోషిక మోహన్, గౌతం గోవర్ధన్, కె.కనకరాజ్, తాళ్లపల్లి మల్లయ్య, జె.రాజు, జె.మోహన్, మార్కపూరి సూర్య, రేణికుంట్ల ప్రీతం తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయి

**-కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్**

మానకొండూర్, ప్రభాతవార్త :



టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గరపడ్డాయని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర మంత్రి కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటారనే ఉద్దేశంతో కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా మానకొండూర్ పోలీస్‌లు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి సంపత్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులచే ముందస్తు అరెస్టు చేయడం సరైనది కాదని ఆరోపించారు. మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే జిల్లాలో అడుగుపెట్టనివ్వమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తామన్నారు. అరెస్టు అయినవారిలో మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, ఎంపీటీసీ చాలిగంటి సంపత్, మండల కో ఆర్డినేటర్ గసిగంటి సంపత్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనకం అశోక్, యూత్ అధ్యక్షుడు గట్టు శ్రీధర్, మానకొండూర్ అధ్యక్షుడు అపరాజు శ్రీనివాస్‌రావు, భోగం నారాయణ ఉన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 సిహెచ్‌పి టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీ, రిలే డి సెక్షన్ జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహించిన ఆవుల లచ్చయ్య మంగళవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా సిహెచ్‌పిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, అధికారులు ఎస్ఈ సదానందం, ఈఈ శ్రీనివాస్‌లు లచ్చయ్య దంపతులకు శాలువాలు కప్పి సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగి అన్నాక పదవీ విరమణ తప్పదని, లచ్చయ్య తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాల నడుమ గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ టిబిజికెఎస్ సెక్రటరీ కొంగ రవీందర్, జిఎం కమిటీ మెంబర్లు ఐ.సత్యం, ప్రభాకర్ రెడ్డి, వకీలుపల్లి ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్ తదితరులున్నారు.

## వరి, మొక్కజొన్న పంటలకు వచ్చే తెగులు గుర్తింపు

**-- నివారణకు తగు సూచనలు చేసిన శాస్త్రవేత్తలు**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని నాంసాని పల్లి, ఓదెలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కెవికె కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు డాక్టర్ వెంకన్న, డాక్టర్ కిరణ్, పెద్దపల్లి ఏడిఏ శ్రీనాథ్‌లు మంగళవారం వరి మొక్కజొన్నలకు వచ్చే తెగులను గుర్తించి వాటి నివారణ కోసం రైతులకు శాస్త్రవేత్తలు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకన్న రైతులకు అవగాహన కల్పిస్తూ వారు మాట్లాడుతూ.... వరికి కాండం తొలుచూ పురుగు వాటి నివారణ కోసం కార్బొఫ్యూ హైడ్రో క్లోరైడ్ 3జీ ఒక ఎకరానికి 8 కిలోలు 2 ఏరు తెగులు నివారణకు పొలాన్ని ఆరబెట్టాలి. మూడు జింకు లోపానికి జింకు సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్‌కు కలిపి పిచికారి చేయాలి. మొక్కజొన్న ఎండు తెగులు నివారణకు ప్రొపికొనజోల్ ఒక్క ఎకరానికి 250 ఎంఎల్ రైతులకు తగు సూచనలు చేసి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, సర్పంచ్ పోతుగంటి రమ, రాజు, ఉప సర్పంచ్ వీరవేణి రమేష్, ఏవో నాగార్జున, ఏఈఓలు సంధ్య, సతీష్, ప్రభాకర్, వంగ మొండయ్య పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి పాఠశాలల ప్రారంభానికి పూర్తి స్థాయి చర్యలతో సిద్ధంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

**ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం మొదటి విడతలో భాగంగా జిల్లాలో ఎంపికైన పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం



అంకుసాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తేలిగూడ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల భవనంలో చేపట్టిన ప్రహరీ కోడ, అదనపు గదులు, మూత్రశాలలు, త్రాగునీరు, వసతుల కల్పన పనులు చేపట్టడం జరిగిందని, ప్రభుత్వం ఆదేశాల మేరకు త్వలోనే ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత గల ప్రతీ ఒక్కరికి పోడు పట్టాలు అందేలా చూడాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

**ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :** ఆర్ఓఆర్ చట్టం ప్రకారం పోడు భూములు సాగు చేసుకుంటున్న అర్హత గల గిరిజనులకు పోడు భూములు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో పోడు పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారి జాబితాను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతీ ఒక్కరికి పోడు పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుతో పాటు 2 ఆధారాలు, 2005లో నివసిస్తున్నట్లు తప్పకుండా దరఖాస్తుకు జత చేయాలని, అర్హులైన వారు వివరాలు ఖచ్చితంగా జాబితాలో ఉండే విధంగా అధికారులు పక్షవేక్షి ంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజస్వ మండల అధికారి రాజేశ్వర్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి మణెమ్మ, మండల పరిషత్ అభివృద్ధి



అధికారులు, మండల పంచాయతీ అధికారులు, కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కాగజ్‌నగర్,(ప్రభాతవార్త) :**



కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్‌కేర్ ఆసుపత్రిలో ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 54 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 25 మందికి ఆపరేషన్‌లు అవసరమని వీరికి విడత వారిగా ఆపరేషన్‌లు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా ప్రతీ మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కంటి శుక్లాలు, కంటి సమస్యలు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జైనూర్,(ప్రభాతవార్త) :**



కంటి సమస్యలు పరిష్కరించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జైనూర్ మండల వైస్ ఎంపిపి చిర్లె లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మండలంలోని జంగాన్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం కంటి వెలుగు కార్యక్రమం జంగాంలో శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ శిబిరం ద్వారా అద్దాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ శ్యామ్‌రావు, ఉప సర్పంచ్ షేక్ చాంద్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ సజ్జాద్ అలీ, పంచాయతీ కార్యదర్శి చెన్న మధు, వైద్యాధికారి జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

**సిర్పూర్(టి),(ప్రభాతవార్త) :**



వన్యప్రాణులను వేటాడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ అధికారులు తెలిపారు. మంగళవారం సిర్పూర్ రేంజ్‌లో గల చీలపెల్లి గ్రామంలో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఎవరైనా అడవులు నరకడం, వన్యప్రాణులను వేటాడడం, ఉచ్చులు, విద్యుత్ తీగలు అమర్చడం చేస్తే అట్టివారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వన్యప్రాణుల కొరకు విద్యుత్ తీగలను అమర్చడం వల్ల వన్యప్రాణులతో పాటు ఎంతో మంది ప్రాణాలను కోల్పోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్ అధికారి వల్క మోహన్‌రావు, బీట్ అధికారులు షాహిద్,నరేష్, అరవింద్, గోపాల్, సంతోష్, గ్రామ పెద్దలు మొగిలి, సత్తయ్య, సుర్పం అర్జున్, శ్రీను, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు ఉపాధ్యాయుల వినతి

**పెంచికల్‌పేట్,(ప్రభాతవార్త) :**



పెంచికల్‌పేట్ మండలంలోని స్థానిక ప్రెస్‌క్లబ్ వద్ద ఉపాధ్యాయులు 317 జీవో రద్దు చేయాలని, ఈ జీవో వల్ల తల్లి ఒక దగ్గర ఒంటరిగా ఉన్నాం , పిల్లలు ఒక దగ్గర, తండ్రి ఒక దగ్గర ఉంటే మానసిక పరిస్థితిపై ఒత్తిడి ఉండి దిని వల్ల తీవ్ర క్షోభకు గురవుతున్నామని జీవో ద్దు చేసి స్థానికత కల్పించాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమలంఒ ఉపాధ్యాయులు శరణ్య, వైలజ, తిరుమల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## ఫిబ్రవరి 2న ఆంగ్లభాష పోటీలు

**నిర్మల్ రూరల్, (ప్రభాతవార్త) :**



ఫిబ్రవరి 2న పట్టణంలోని సోమవార్‌పేటలో ఆంగ్లభాష పోటీలను నిర్వహిస్తున్నట్లు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్, డిఈవో రవీందర్‌రెడ్డి, అధ్యక్షులు కద్దార్ల రవీంద్ర తెలిపారు. ఈమేరకు ప్రధాన కార్యదర్శి భూమన్న యాదవ్‌తో కలిసి మంగళవారం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో 19 మండలాలలో ఈమేరకు టెల్లింగ్, స్పెల్ రిజార్ట్స్ పోటీలను నిర్వహించామని తెలిపారు. మండలస్థాయిలో ప్రతిభకనపిన 76 మంది విద్యార్థులతో జిల్లాస్థాయిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్టా నాయకులు వేణుగోపాల్, తరన్‌కుమార్, మల్లయ్య, రాంమోహన్, గంగాధర్, డేవిడ్, గంగన్న, మోహన్‌రావు, రమణ, వివేకానంద, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన

**కాగజ్‌నగర్‌రూరల్,(ప్రభాతవార్త) :**



కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్‌నగర్, గన్నారం గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయాధికారి రామకృష్ణ వరి పొలాలను క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత సీజన్‌లో తీసుకోవాల్సి న సస్యరక్షణ చర్యలపై రైతులకు వివరించారు. వరి పొలాల్లో మొగిపురుగు ఉధృతి అధికంగా ఉందని, వేరుకుళ్ల కూడా గమనించడం జరిగిందని మొగిపురుగు నివారణకు ఎకరానికి 10క ఇలోల కార్బోప్యూరాన్ గులికలు చలుకోవాలని సూచించారు. గుళికలు చల్లిన తర్వాత కూడా మొగిపురుగు ఉన్నచో కోరాజిన్ 60ఎంఎల్, పాలిరామ్ కలిపి పిచికారి చేయాలని రైతులకు తెలిపారు. అనంతరం ఏఈఓలు నమోదు చేసిన పంట వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు వేసిన పంట ఆన్‌లైన్‌లో చేసిన పంట సరిగా ఉన్నాయా లేవా అని పర్యక్షేవించారు. అదే విధంగా ఈకేవైసీ చేసుకోని రైతులు త్వరగా ఈకేవైసి చేసుకోవాలని కోరారు. ఏవో వెంట ఏఈఓ శైలేష్, రైతులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి స్వంత భవనంమంజూరు చేయాలి

**వాంకిడి,(ప్రభాతవార్త) :**



వాంకిడి మండలంలోని ఖిరిడి గ్రామ పంచాయతీలో గల అంగన్‌వాడీ రెండవ కేంద్రానికి స్వంత భవనం మంజూరు చేయాలని మంగళవారం ప్రజా సంఘాల నాయకులు సీడీపీవో రేణుకకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఖిరిడి గ్రామ పంచాయతీ పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థలో చేరుకోవడం వల్ల రెండు సంవత్సరాల క్రితం కూల్చి వేయడం జరిగిందని అప్పటి నుండి ఆ అంగన్వాడీ కేంద్రం అద్దె భవనంలో కొనసాగడం వల్ల విద్యార్థులు, గర్భిణి స్త్రీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదే విధంగా లింబుగూడ, భీమ్‌గూడ రెండు గ్రామాలను కలుపుకొని నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని మంజూరు చేసి టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తిక్, సీపీఐ ఎంఎల్ రెడ్‌స్టార్ జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి, ఏబీఎం జిల్లా కార్యదర్శి పెందూర్ రాజేష్, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి దుర్గం నిఖిల్ పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి

**- రూ.2.25లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత**



ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:

ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామకం కోసం ఓ ప్రయివేట్ ఏజెన్సీ నుంచి రూ.రెండులక్షల 25 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ వలలో పడ్డ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి వ్యవహారం ఆదిలాబాద్‌లో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కళాశాల కేర్ యూనిట్‌లో 24 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల నియామకం కోసం దుర్గం లేబర్ ఎస్సీ కాంట్రాక్ట్ ఏజెన్సీ నుంచి ఆదిలాబాద్ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారులు మూడు లక్షలు డిమాండ్ చేశారు. ఇందు కోసం దుర్గం ఏజెన్సీ యజమాని దుర్గం శేఖర్ 2.25లక్షల రూపాయల లంచం ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. లంచం కోసం వేధిస్తున్న సంఘటనపై దుర్గం శేఖర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా మంగళవారం జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో పక్క వ్యూహం ప్రకారం రూ.2.25లక్షల నగదు జిల్లా ఎంప్లాయిమెర్ అధికారి కిరణ్‌కుమార్‌లకు లంచం ఇస్తుండగా అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ భద్రయ్య ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఉపాధి కార్యాలయంలో ఇంత పెద్ద మొత్తంలో లంచం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఎంప్లాయిమెంట్ అధికారి కిరణ్‌కుమార్, జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి విజయలక్ష్మి మధ్యవర్తిగా ఉన్నరిమ్స్ జూనియర్ అసిస్టెంట్ తేజ లపై ఇమీడియట్ కేసు నమోదు చేసుకొని నిందితులను కరీంనగర్ జిల్లా ఏసీబీ కోర్టుకు తరలించారు. ఏసీబీదాడుల్లో డీఎస్పీ భద్రయ్యతో పాటు ఇన్స్‌పెక్టర్ రవీందర్‌రెడ్డి, జానిరెడ్డి, తిరుపతి, సునీల్‌కుమార్ ఉన్నారు.

## మైనార్టీ రుణాల ఎంపిక కోసం లక్కీడ్రా

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని మైనార్టీ రుణాల ఎంపిక కోసం లక్కీడ్రాను మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ అబ్దుల్ సమద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మైనార్టీ రుణదారుల కోసం 117 మంది దరఖాస్తు చేసుకోగా, ఇందులో హార్డ్ కాపీ ఇవ్వని వారు 18 మంది ఉన్నట్లు తెలిపారు. మిగితా 99 దరఖాస్తుదారుల పేర్లు చిట్టీలపై రాసి లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన ఎంపీడీఓ తెలిపారు. దరఖాస్తులతో లక్ష రూపాయల రుణం కోసం 58 దరఖాస్తులు రాగా, దాంట్లో నుంచి అనీష్ బేగం, వాంకిడిని ఎంపిక చేశారు. రెండు లక్షల రుణంలో 42 దరఖాస్తులు రాగా దాంట్లో నుంచి షేక్ మౌలానా, తేజాపూర్‌లను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు ఎంపీడీఓ అబ్దుల్ సమద్ తెలిపారు.

## వేణుగోపాలచారిని కలిసిన కజ్జర్ల గ్రామస్తులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లో మంగళవారం నీటిపారుదల శాఖ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారిని తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామస్తులు కలిశారు. ఈ సందర్భంగా కజ్జర్ల గ్రామంలోని కొత్త చెరువు వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మిస్తే కజ్జర్ల గ్రామ గొలుసుకట్టు చెరువులకు నీరు ఇవ్వవచ్చు. దాన్ని నిర్మించండని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దానికి చైర్మన్ సానుకూలంగా స్పందించారు. లిఫ్ట్ నిర్మించడానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి చింతలపెల్లి దేవారెడ్డి, బోథ్ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మెట్టు కిరణ్‌కుమార్ ఉన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రానికి చెందిన అత్తెన రాజు(44) అనే వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన అత్తెన రాజుకు తన భార్య శైలజ మధ్య కొన్నేళ్లుగా ఆర్థిక విషయాల్లో మనస్పర్థలు ఏర్పడగా శైలజ పిల్లలతో ప్రస్తుతం జగిత్యాల్లో ఉంటున్నారు. కాగా ఇంట్లో ఎవరూలేని సమయంలో రాజు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. రాజు సోదరి రాజవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రాజు వృత్తిరీత్యా సిరిసిల్ల కోర్టులో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు.

## ప్రజల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి**

ముధోల్, ప్రభాతవార్త :



ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ముధోల్‌లోని తహసిల్దార్ కార్యాలయ ఆవరనలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపిల్లల వివాహానికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా రూ.101016లు అందిస్తుందని వెల్లడించారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని వివరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తుందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మొదటిస్థానంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆయేషా అఫ్రోజ్‌ఖాన్, తహసిల్దార్ శ్యాంసుందర్, స్థానిక సర్పంచ్ వెంకటపురి రాజేంధర్, ఎంపిటిసి సభ్యులు గంగాధర్, ఆత్మ స్వరూప్, సరళ శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మెన్ సురేంధర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాలీద్, నాయకులు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, లబ్ధిదారులు, రెవెన్యూశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో జిల్లా స్థాయి క్రీడాకారుల ప్రతిభ

బెల్లంపల్లి, ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో మంచిర్యాల జిల్లా జట్టు పాల్గొని 8 గోల్డ్ మెడల్స్, ఆరు సిల్వర్ మెడల్స్, 8 బ్రోంజ్ మెడల్స్ సాధించడం జరిగిందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బుచ్చి రామారావు, మాస్టర్ జిల్లపల్లి వెంకటస్వామి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నూతన చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక టోర్నమెంట్‌లకు గత ఆరు సంవత్సరాలుగా టెక్నికల్ కమిటి చైర్మన్‌గా సేవలందిస్తున్నందుకు అలాగే తైక్వాండో మార్షల్ ఆర్ట్‌ను తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చేయడంలో పాత్ర పోషిస్తున్నందుకు జిల్లపెల్లి వెంకటస్వామికి ప్రశాంసా పత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సీనియర్ కోచ్‌లు మండ శ్రీనివాస్, ఆకిరెడ్డి శ్రావణ్ కుమార్, జంగాపెల్లి అజయ్, అరుణ్, ప్రసాద్, వీరేష్‌లు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎమ్మెల్యేలకు ట్రైబల్ టీచర్స్ ఏజేసి సభ్యుల వినతి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

లోక్‌బాడీలో చేపడుతున్న ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్‌లలో గతంలో చేపట్టిన విధంగా చేపట్టాలని, ఏజేన్సీ, మైదాన ప్రాంతాలకు చెందిన లిస్టులు వేరు వేరుగా పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని కోరుతూ ట్రైబల్ టీచర్స్ ఏజేసి సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్యే ఆత్రం సక్కులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేందుకు తమ వంతు కృషిచేస్తామని చెప్పడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాక్ సభ్యులు గంగారాం, కపిల్, భీమ్‌రావు, రాజుకుమార్, కిరణ్, తలండి లక్ష్మణ్, శ్రీనివాస్, నగేష్, మనోహర్, చిన్ను,పోచారి, ఎం. శ్రీనివాస్, తుకారాం, తిరుపతి, అశోక్, నారాయణ, కైలాస్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## సంకల్పబలం ముందు ఏదైనా సాధ్యమే..

**-అగ్నిపత్‌లో ఎంపికైన సాయి నీరజ్**

**-అభినందిస్తున్న మండల వాసులు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం నూతన ఆలోచనతో మన భారత దేశ సరిహద్దుల్లో విధులను నిర్వహించడానికి నూతన ఒరవడితో అగ్నిపత్ సైనిక సోల్జర్‌ల నియామకాన్ని అమలు చేసిన సంగతి తెలిసిందే. తలమడుగు మండల వాసి ఒకే ఒక్కడు చిన్న మధ్యతరగతి కుటుంబానికి చెందిన పొట్టిపెళ్లి సత్యనారాయణ లక్ష్మి దంపతులకు జన్మించిన పొట్టి పెళ్లి సాయి నిరాజ్ ఝురి గ్రామానికి చెందిన యువకుడు రెండుసార్లు దగ్గరికి వెళ్లి విఫలం కాగా మూడోసారి చివరి సారిక నిర్ణయించుకొని ముందుకు సాగగా 15వ తేదీన పరీక్ష రాసి మెడికల్ టెస్టుల్లో ఫిజికల్ టెస్టుల్లో ఉత్తీర్ణత సాధించి జనవరి 28వ రాత్రి సమయంలో విడుదలైన ఫలితాల్లో అగ్నిపత్ సోల్జర్‌గా ఎంపిక కావడంపై గ్రామస్తులు, యువకులు, మండలవాసులు ఆయనను అభినందిస్తున్నారు.సంకల్ప బలంతో లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేసిన వారికి ఎప్పటికైనా విజయం దక్కుతుందని , ఈ సాధనలోనే నేను ముందుకు సాగాలని, అందుకే ఈరోజు నేను ఈఅగ్నిపత్‌కు సెలెక్ట్ అయ్యాయని యువతరం కూడా లక్ష్య సాధనకోస అలుపెరుగని ప్రయత్నాలు చేస్తూ ఉంటే కచ్చితంగా విజయం సాధిస్తారని సూచించారు. నెవర్ గివ్ ఆప్ అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.

## సోషల్ మీడియాపై అవగాహన కలిగి ఉండాలి

**-ఎస్సై డి. సునీల్**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



సామాజిక మాధ్యమాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సునీల్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషన్‌లో యువకులకు సోషల్ మీడియాపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై సునీల్ మాట్లాడారు. సోషల్ మీడియా వాడేటప్పుడు అనేక రకాల జాగ్రత్తలు తీసుకుంటూ పోస్టులను పెట్టాలని సూచించారు.ఇతరులను కించపర్చే విధంగా పోస్టులను పెట్టకూడదన్నారు. ఎదుటి వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియా వేదికగా పోస్టులను పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హరివిల్లు కవనజల్లు పుస్తకం ఆవిష్కరణ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ జిల్లా వాసి ఉపాధ్యాయురాలు సరిత రాసిన హరివిల్లు కవనజల్లు పుస్తకాన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తక రచయిత సరిత మాట్లాడుతూ విద్యార్థుల్లో రచన సాహిత్యాన్ని పెంపొందించడానికి ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తెలుగు సాహిత్యలపై తెలుగు పద్యాలపై నేటి విద్యార్థులకు చాలా అవసరమని, వీటిని తప్పకుండా తెలుసుకోవాలని కాలనీ సూచించారు. ఈ బుక్‌ని ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరి ముందు ఆవిష్కరించడం నాకెంతో సంతోషంగా ఉందన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మార్చురీ గది లేక ఆరుబయటే శవం

లక్షెట్టిపేట, ప్రభాతవార్త:



లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల పట్టణంలో నూతనంగా 30 పడకల ఆసుపత్రి కోసం పాత ఆసుపత్రి భవనం కూల్చివేయడంతో తాత్కాలింగా ఆసుపత్రి నిర్వహణ పాత ఎంపిడిఓ కార్యాలయంకు మార్చారు. గది లేకపోవడంతో సోమవారం రాత్రి జన్నారం మండలంకు చెందిన వ్యక్తి ఆత్మహత్య చేసుకుని చని పోవ డంతో మృతుని కుటుం బీకు లు రాత్రంతా లక్షెట్టిపేట ప్రభు త్వ ఆసుపత్రి వద్ద జీపులో కాలం గడిపారు. ఇట్టి వి షయంపై ఆసుపత్రి సూపరిడెంట్ ఆకుల శ్రీనివాస్‌ను మీడియా వివరణ కోరగా గత రెండు రోజుల క్రితం ఆసుపత్రిని పాత ఎంపిడివో కార్యాలయంలోకి ఆసుపత్రిని ఆసుపత్రిని మార్చడం జరిగిందన్నారు. ఇక్కడ ఇంకా పూర్తి స్థాయిలో వసతులు లేవని ఇప్పుడు మొత్తం ఆసుపత్రిని సర్ధడం జరుగుతుందన్నారు. జన్నారం నుండి ఒక వ్యక్తి ఉరి వేసుకొని మృతి చెందగా మృతదేహంను తీసుకువచ్చిన మాట వాస్తవమే కానీ గది లేక ఇక్కడ పోస్టుమార్టం చేయించుకోవాల్సిందిగా పోలీసులకు, మృతుని కుటుంబీకులకు కూడా తెలిపామన్నారు. అంతే కాకుండా ఈ ఆసుపత్రి ఒక లక్షెట్టిపేట మండలం ప్రజలకే కాకుండా చుట్టూ ప్రక్కల ప్రాంతాల్లో ఉన్న దండేపల్లి, జన్నారం, వెల్గటూర్ నుండి కూడా చాలా కేసులు వస్తుంటాయన్నారు. మార్చురీ తప్పకుండా ఉండాలని అందుకోసం ఉన్నతాధికారులకు నివేదికను పంపించడం జరిగిందన్నారు. అధికారులు స్పందించి వెంటనే మార్చురీ గదిని ఏర్పాటు చేస్తే ఏలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా పనులు ముందుకు సాగుతాయని వైద్యుడు తెలిపారు.

# కంటి వెలుగు దేశానికే ఆదర్శం

**- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

మంచిర్యాల, ప్రభాతవార్త:

మంగళవారం మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల మున్సిపాలిటి పరిధిలోని గౌతమి నగర్, 16వ వార్డు, గాంధీ నగర్ ఏరియాలో ఉన్న కంటి వెలుగు శిబిరాలను మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అందత్వాన్ని నివారి ంచేందుకు వెలుగు పథకం రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని ఆయన అన్నారు. కేసిఆర్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం మొదటి దశ విజయవతమైందని, వృద్దుల కోసం కంటి వెలుగు సమస్యలు ఉన్న వారికి వారి జీవితాలలో వెలుగు నింపాలని ముఖ్య ఉద్దేశంతో ప్రబుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. సీఎం కేసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇప్పటివరకు దేశంలో ఎక్కడా అమలు చేయడం లేదు అన్నారు. ముఖ్యంగా తెలంగాణలో అమలువుతున్న దళిత బంధు, రైతు బంధు, రైతు భీమా, మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, కేసిఆర్ కిట్టు, ఒంటరి మహిళ పెన్షన్లు వంటి పథకాలు దేశానికే ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, ఏఎమ్‌సి చైర్మన్ పల్లె భూమేష్, కౌన్సిలర్ సిరికొండ పద్మ-కొండల్ రావు, కౌన్సిలర్ బొరిగం




శ్రీనివాస్, శ్రీపతి శ్రీనివాస్, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగలు...
## బాబోయ్ దొంగలు

**- లక్షెట్టిపేటలో రెచ్చిపోతున్న దొంగలు**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త:



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటీలో వరుస దొంగతనాలు ప్రజలను భయభ్రాంతుకు గురి చేస్తున్నాయి. పట్టపగలే దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు ఇల్లు వదిలి ఊరు వెళ్లాన్న, స్వంత పనులకు కూడా వెళ్లాలంటే జంకుతున్నారు. గత వారం రోజులలో మూడవ దొంగతనం కోర్టు చౌరస్తాలోని బండారి నారాయణ ఇంటిలో జరిగింది. ఈ చోరీలో కొంత వెండి, పదివేల రూపాయల నగదు దొంగలించబడినట్లు ప్రాథమికంగా తెలుస్తుంది. దొంగలు పట్టపగలు ఇంటి తాళాలు పగులగొట్టి దోపిడికి పాల్పడ్డారు. సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత వారం స్థానిక గురుకుల పాఠశాలలో రాత్రి పూట దొంగతనం జరుగగా, రెండు రోజుల క్రితం శివాజీనగర్‌లో పగలే తాళాలు పగులగొట్టి బంగారు హారంతో పాటు నలభై వేల రూపాయలు దొంగతనం జరుగడంతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు. ఎలాగైనా దొంగలను పట్టుకుని దోపిడి దొంగల భారి నుండి కాపాడాలని కోరుతున్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకోని దర్యాప్తు చేస్తున్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని పారంభించిన మున్సిపల్ చైర్మన్

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:



పుర పరిధిలో 3వ వార్డులో కంటి వెలుగు రెండో విడుత కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ. మంగళవారం రోజున వార్డు కౌన్సిలర్ కొక్కుల స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో కంటి వెలుగు రెండో విడుతలో భాగంగా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వార్డు సభ్యులందరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ సమావేశానికి బయల్దేరిన మండల కాంగ్రెస్ నాయకులు

జైనూర్,ప్రభాతవార్త :

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి జైనూర్ మండల నుండి పార్టీ ముఖ్య నాయకులు బయల్దేరారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. హాత్ సే హాత్ జోడే యాత్ర దేశ నిర్ధేశం కోసం ఈ సమావేశం జరగనున్నట్లు తెలిపారు. ఆసిఫాబాద్ వెళ్లిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు ముకీద్ అహ్మద్, నాయకులు ఇస్లాం, బాబు పఠాన్, రఫీ ఉద్దీన్, భుజంగరావు, కోటేశ్వర్, తదితరులు ఉన్నారు.

# మంచిర్యాల వార్త

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్లాంకెట్స్ పంపిణి

మంచిర్యాల, ప్రభాతవార్త:




మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల ఆధ్వర్యంలో లయన్ డేగ బాబు సహకారంతో వేంపల్లి గ్రామంలో 200 మందికి 60 వేల రూపాయల విలువ గల బ్లాంకెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్ఎన్ దొంతుల ముఖేష్, సెక్రటరీ లయన్ పి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఎల్ఎన్ చందూరు సుధాకర్ జెసి లయన్ కొత్త సురేందర్, ప్రోగ్రాం చైర్మన్ లయన్ డేగ బాబు, డిస్టిక్ కో ఆర్డినేటర్స్ లయన్ వి.రామాంజనేయులు, ఎల్ఎన్ డాక్టర్ సుగుణాకర్ రెడ్డి, జెంట్స్ సెక్రటరీ లయన్ కె రామస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఎల్ఎన్ డేగ బాబుకు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ సభ్యులందరికి పేరుపేరునా ధన్యవాదాలు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు.

## జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే ధ్యేయం

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త:



జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అహర్నిశలు పని చేస్తుందని యూనియన్ సభ్యత్వ బాధ్యులు రూపి రెడ్డి ప్రకాష్ రెడ్డి, కాచం సతీష్‌లు పేర్కొన్నారు. మంగళవారం దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట మండల కేంద్రాల్లో యూనియన్ సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటానికి కూడా సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే(ఐజేయూ) పోరాటాల వల్లనే జర్నలిస్టులకు అనేక మంది జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా, ఆపద కాలంలో ఆర్థిక సహకారాలు కూడా అందించిన ఘనత మన యూనియన్‌కే దక్కిందన్నారు. జర్నలిస్టులు అందరికి ఇంటి స్థలాలు, ఇళ్లు ఇప్పించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేపట్టి యూనియన్ బలోపేతం కోసం అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటి సభ్యడు మానిశెట్టి మాంతయ్య, సీనియర్ జర్నలిస్టులు ఆకుల రాజు, సురేష్ చౌదరి, బిజ్జురి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల సత్యం, జన్నారం, లక్షెట్టిపేట పాత్రికేయులతో పాటు దండేపల్లి మండల పాత్రికేయులు వెంకటేష్, రాజన్న, సుభాష్, వెంకటపతి, మల్లేష్, లక్ష్మణ్, హరీష్, సుంకె వినిత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త:

దండేపల్లి మండలంలోని రెబ్బెనపల్లి గ్రామానికి చెందిన ఒడ్డె రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్ రావు, మృతుడి కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా మృతుడు రాజయ్య కుటుంబ సభ్యులు విజిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కందుల అశోక్, చుంచు శ్రీనివాస్, ఎంబడి మల్లయ్య, ఒడ్డె సత్తయ్య, ఎంబడి సత్య నారాయణ, చుంచు మల్లేష్, ఎంబడి కిషన్, కడారి శంకరయ్య, డాన్ శ్రీను పాల్గొన్నారు.



# అక్కకొండ జాతరకు వేళాయె..

**- నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం**
**- ఈనెల 2న కళ్యాణం, 5న జాతర (రథోత్సవం)**

ఖానాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం మండలంలోని పురాతన శ్రీ అక్కకొండ లక్ష్మీనర్సింహస్వామి వారి ఆలయ వార్షికోత్సవాలు ఈనెల 1వ తేది బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 7వ తేది మంగళవారం రోజున ఈ ఉత్సవాలు ముగియనున్నాయి. గోదావరి నదికి చేరువలో దట్టమైన అడవిలో గుట్టలపై వెలసిన స్వామివారి జాతర, కళ్యాణం, ఇతర పూజలు వైభవంగా జరుగుతాయి. భక్తులు ఈ ఆలయ దర్శనానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచే కాకుండా నిజామాబాద్, కరీంనగర్, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.

**-7వ తేది వరకు ఉత్సవాలు...**

ఆలయ వార్షిక ఉత్సవాలు ఈనెల 1వ తేదిన ప్రారంభమై 7వ తేది వరకు కొనసాగనున్నాయి. బుధవారం సాయంత్రం స్వామివారిని ఎలగడప నుంచి దిల్దార్ నగర్ పురవీధులగుండా పల్లకిలో ఊరేగింపును నిర్వహించి ఆలయం వరకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేయనున్నారు. 2న స్వామి వారి కళ్యాణం జరుగునని ఆలయ కమిటి సభ్యులు, ఆలయ అర్చకులు ఒద్దిపర్తి వంశీకృష్ణ తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం, 3న,4న వివిధ రకాలపూజలు, 5న సుదర్శన నరసింహ హోమంతోపాటు సాయంత్రం జాతర, రథోత్సవం అత్యంత అద్భుతంగా జరుగును. 6న వివిధ రకాల పూజలు, 7న పవిత్రోత్సవం, ముగింపు కార్య క్రమాలు జరుగును. ఇట్టి పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. జాతర ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు కొనసాగుతుందన్నారు.

**-ఆలయ విశిష్టత....**

పరమపావని గౌతమి గోదావరి నది తీరాన నిర్మల్ జిల్లా కడెం మండలం దిల్దార్‌నగర్, ఎలగడప, సారంగాపూర్ గ్రామాల సమీపంలో దట్టమైన అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ అక్కకొండ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ప్రతీ సంవత్సరం రాత్రిపూట జాతర జరిగి, తెల్లవారుజామున కొందరు భక్తులు వంటచేసుకుని వెళ్లడం ఒక ప్రత్యేకత. కోరిన కోర్కెలు తీర్చి కొంగుబంగారంగా అక్కకొండ లక్ష్మీనర్సింహస్వామిని పిలుస్తారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు 1 నుంచి మూడు రోజులపాటు అక్కడే ఉండి పూజలు ముగించుకుని వెళ్లడం ఇక్కడి విశేషం.

**-వారంరోజులు ప్రత్యేక పూజలు :**

**ఆలయ ప్రధాన అర్చకులు ఒద్దిపర్తి వంశీకృష్ణ**



ఆలయ ప్రధాన అర్చకులు ఒద్దిపర్తి వంశీకృష్ణశ్రీ అక్కకొండ లక్ష్మి నర్సింహస్వామి ఆలయంలో నేటి నుంచి 7వ తేది వరకు ప్రత్యేక పూజలు నిర్వహిం చబడుతా యని ఆలయ ప్రధా న అర్చకులు ఒద్దిపర్తి వంశీకృష్ణ తెలిపారు. ఇందులో స్వామివారి ప్రాంగణంలో సుదర్శనయాగం, స్వామివారి కళ్యాణం, జాతర అత్యంత అద్భుతంగా నిర్వహిస్తారన్నారు.

**-అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం..**
**ఆలయ కమిటి అధ్యక్షులు**
**బుర్ర రాజా రమేష్‌గౌడ్**



శ్రీ అక్కకొండ లక్ష్మీ నర్సింహస్వామి బ్రహ్మోత్స వాలకు విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలు గకుండా అన్ని ఏర్పాట్లు చేస్తు న్నా మని ఆలయ కమిటి అధ్యక్షులు బుర్ర రాజా రమేష్‌గౌడ్ తెలిపారు. ఈ ఉత్స వాలకు వివిధ జిల్లా లతో పాటు మహారాష్ట్ర నుంచి సైతం భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారన్నారు. పోలీసుల సహ కారంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలు గకుండా ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దీవెనలు పొందాలన్నారు.

# జిల్లాలో రేపటి నుంచి మన ఊరు మనబడి పాఠశాలల ప్రారంభోత్సవం

**- జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం కింద జిల్లాలో ఎంపికైన 260 పాఠశాలలో ఇప్పటి వరకు పూర్తయిన 4 మోడల్ పాఠశాలలను రేపు నియోజకవర్గాల పరిధిలో ఆయా మంత్రులు, ఎమ్మెల్యే ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ రూరల్ మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఎల్లపల్లిని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ పాఠశాలలో తాగునీరు, మరుదుదొడ్లు, విద్యుత్, ఫ్లోరింగ్, ఫాల్‌సీలింగ్, హ్యాండ్‌వాష్, సంప్, టైల్స్, గ్రీన్‌చాక్‌బోర్డులు, డిజిటల్ పరికరాలు, కిచెన్‌షెడ్ వంటి 12 రకాల అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిచేయడం జరిగిందని, నూతన రంగులు వేసి, అందంగా తీర్చిదిద్ది ప్రారంభానికి సిద్ధం చేశామని ఆయన తెలిపారు. అలాగే ముధోల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి భైంసాలోని ఎంపిపి ఎస్ వోవైసీ నగర్ పాఠశాలకు, కుభీర్ మండలంలోని కస్రా ప్రాథమిక పాఠశాలను ప్రారంభిస్తారని, ఖానాపూర్ మండలంలోని



చింతలపేట ప్రాథమిక పాఠశాలను ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రారంభిస్తారని, ఈ పాఠశాలలను మోడల్ పాఠశాలల కింద ఎంపికచేసి 12 రకాల మౌళిక పనులు చేపట్టి పూర్తిచేశామని తెలిపారు.

# ఈద్గా నిర్మాణ పనులను ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్, ప్రభాతవార్త :

ఇచ్చిన హామీమేరకు అతి తక్కువ సమయంలోనే స్థలం మంజూరు చేయించి ఈద్గాను నిర్మిస్తున్నామని, మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్ పట్టణం శివారు చించోలి(బి) గ్రామ శివారులో కొత్త ఈద్గా నిర్మాణానికి ముస్లిం మతపెద్దలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశాలమైన స్థలంలో ప్రశాంత వాతావరణంలో ముస్లిం సోదరులు ప్రార్థనలు జరుపుకునేందుకు 12 ఎకరాల స్థలంలో మినార్ల ఏర్పాటు, ప్రహరీగోడ, ప్రధాన ద్వారం ఏర్పాటుకు కేటా యించామన్నారు. సుమారు 25 వేల మందికి పైగా సామూహిక ప్రార్థనలు చేసుకునేలా దీనిని నిర్మిస్తున్నామని తెలిపారు. రంజాన్ పండుగ వరకు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీ, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, కౌన్సిలర్లు తౌహిద్ ఉద్దీన్ రఫ్ఫు, సలీం, ముస్లిం మత



పెద్దలు మహ్మద్ యూసుఫ్, హబీబ్ బిలానీ, నాయకులు రిజ్వాన్, అబ్దుల్ జావిద్, ఫిర్దోస్, ఖాన్, ముషీరలు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## కొత్తమాస్టర్‌ప్లాన్‌ను మంత్రి వెంటనే రద్దు చేయాలి

**- బీజేపీ దళితమోర్చ నాయకుల డిమాండ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేయనున్న కొత్తమాస్టర్ ప్లాన్‌ను రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి వెంటనే రద్దు చేయాలని బీజేపీ దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో మాస్టర్ ప్లాన్ రద్దు కోసం బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించే ధర్నాను పోలీసులు అడ్డుకుని ముందస్తుగానే అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్ మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాల ఫలితంగా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఉద్యమాలను, ధర్నాలను అణచివేస్తూ అక్రమ అరెస్టులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. దీనిని భారతీయ జనతాపార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పట్టణ కేంద్రంలో కొత్త మాస్టర్ ప్లాన్ పేరిట మంత్రిఇ ఇంద్రకరణ్‌రెడ్డి అక్రమాలకు పాల్పడుతూ నిరుపేదల ఉసురు పోసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. బీజేపీ నాయకులు వారి అక్రమాలకు బయటపెడుతున్నారని తెలుసుకుని ఉదయం వేకువజామున పోలీసులు తమను అడ్డుకుని అరెస్టులు చేస్తున్నారన్నారు. బిజెపి కార్యకర్తలు ఎంతటి అరెస్టులకు భయపడేది లేదని, జైలుకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. మంత్రి అల్లోల మాస్టర్‌ప్లాన్ భూ భాగోతం ప్రజల్లో బయటపెట్టి బట్టబయలు చేసి తీరుతామని హెచ్చరించారు. మంత్రిని ఇంటికి పంపేవరకు ఉద్యమాలు ఆగవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేకల అశోక్, ఎస్టీమోర్చా మండల అధ్యక్షులు సుంకరి ముత్యం, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దావా సాయన్న యాదవ్, మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు ముత్యపల్లి నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ చింత ప్రవీన్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయిలో నిర్మల్ జిల్లాకు 4వ స్థానం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :




తెలంగాణ ప్రభుత్వం పల్లె యువతను క్రీడలలో ప్రోత్సహించేందుకు క్రీడ ప్రాంగణాన్ని ఏర్పాటుచేసింది. అయితే తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు లక్ష్యసాధనలో నిర్మల్ జిల్లాకు రాష్ట్రంలో 4వ స్థానం రాగా, కొమురంభీం జిల్లా చివరి స్థానంలో ఉంది. ఆదిలాబాద్ 17, మంచిర్యాల 20 స్థానాల్లో ఉన్నాయి. లక్షల్లో నిధులు వెచ్చించినా నిర్వహణ, సదుపాయాలు, స్థలం, పరికరాలు దూరభారం వంటి సమస్యలతో లక్ష్యం నీరుగారిపోతుంది.

## మంత్రి అల్లోలకు అంగన్‌వాడీల వినతి

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి మంగళవారం రోజు అంగన్‌వాడీ ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. నిర్మల్‌లోని మంత్రి నివాసంలో వారు కలిసి తమ సమస్యలను వివరించారు. వేతనాలు పెంచడంతో పాటు తమ సమస్యలను పరిష్కరించాలని అందులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు పాల్గొన్నారు.



# ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

**- రాష్ట్రంలో 13లక్షలపై మందికి పరీక్షలు పూర్తి**
**- 2.94లక్షలపై మందికి రీడింగ్ కళ్ళద్దాల పంపిణీ పూర్తి**
**- 2.05లక్షలు ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల ఆర్డర్**
**- కలెక్టర్ సంగీత సత్యనారాయణ**

**రామగిరి, జనవరి31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఆయా శిబిరాల్లో కంటి పరీక్షలు చేయించుకోవాలని, ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 13లక్షలపై మందికి కంటి పరీక్షలను ఆయా క్యాంపులో నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా 2.94లక్షల మందికి రీడింగ్‌కళ్ళద్దాల పంపిణీ పూర్తయిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ అన్నారు. మంగళవారం రామగిరి మండలంలోని బేగంపేట్ పిహెచ్‌సీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రాజపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు క్యాంప్‌ని సందర్శించారు. ఈసందర్భంగా కల్టెకర్ ప్రజలతో మాట్లాడి క్యాంపులో జరుగుతున్న పరీక్షల తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందురూ కంటి క్యాంపుకి వచ్చి పరీక్షలు చేయించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకొని క్యాంపును విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. అదే





విధంగా క్యాంపు నిర్వహణ సమయంలో అవసరమైన వారికి వెంటనే రీడింగ్ కళ్ళద్దాలను పంపినీ చేయాలన్నారు. అదే విధంగా ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు అవసరమైన వారి వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు కలెక్టర్. ఈక్రమంలో నమోదు చేసిన 15రోజుల్లో సంబంధిత పిహెచ్‌సికి చేరుతాయని వాటిని లబ్దిదారులకు అందించాలని సూచించారు. అలాగే కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ సమయంలో డాటా ఎంట్రీ పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ప్రతి రోజు అందుబాటులో ఉన్న రీడింగ్ కళ్ళద్దాలు స్టాక్ అంచనా వేసుకోవాలన్నారు. అవసరమైన కళ్ళద్దాల సంఖ్యను ముందుగానే తెలియజేయాలన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఈప్రత్యేక కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఇప్పటికే 13లక్షల మంది ప్రజలకుపైగా కంటి పరీక్షల క్యాంపులో పరీక్షలను నిర్వహిచడం జరిగిందన్నారు. అదే విధంగా 2.94లక్షల మందికి రీడింగ్‌కళ్ళద్దాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. ఇంకా రాష్ట్రం 2.05లక్షల మందికి కావాల్సిన ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను ఆర్డర్‌ను త్వరలో మన జిల్లా నుంచి చేసిన ఆర్డర్‌లు సంబంధిత పిహెచ్‌సీలకు చేరుతాయన్నారు. అదే విధంగా జిల్లాలో క్వాలిటి కంట్రోల్ బృందాలు విస్తృతంగా పర్యటిస్తున్నాయని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. వారి ఫీడ్‌బ్యాక్‌తో అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అమె వేంట రామగిరి ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, ఎంపీడిఓ రమేష్, ఎంపీఓ కాటం భాస్కర్, గ్రామా సర్పంచ్ పాశం ఓదేలు యాదవ్ విద్యాధికారి పల్లెపాటి సంపత్‌రావు, సంబంధిత అధికారులు, బేగంపేట్ పిహెచ్‌సీ వైద్యా సిబ్బంది తదితరులున్నారు.

## వెలుగునువ్వని కంటి పరీక్షలు..?

**- పక్కదారి పడుతున్న కళ్ళద్దాలు - మందులిచ్చి పంపుతున్న వైద్యులు**

**రామగిరి, జనవరి31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలందరికీ వైద్య సేవలందించేందుకు అవాయిడేబుల్ బ్లైండ్‌నెస్ ఫ్రీ తెలంగాణదిశగా పని చేసేందుకు కంటి వెలుగు పేరుతో రాష్ట్రంలోని మొత్తం జనాభాను కవర్ చేయడంకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో శ్రీకారం చుట్టి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంను జనవరి 18న చెప్పట్టింది. కానీ తెలంగాణ రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాలోని రామగిరి మండలంలో నిర్వహించే కంటి వెలుగు క్యాంపుల్లో భాగంగా రామయ్యపల్లి గ్రామంలో పూర్తయిన, రాజపూర్‌లో జరుగుతున్న కంటి వెలుగు క్యాంపులో పరీక్షల తీరుపై విమర్శలు గుప్పుమంటున్నాయి. దానికి నిదర్శనమే రామగిరి మండలంలో నిర్వహించే వివిధ గ్రామాల క్యాంపుల్లో వెలుగులిచ్చే కంటి అద్దాలను పక్కదారి పడుతున్నట్లు తెలుస్తోంది. కంటి పరీక్షలు, అద్దాలు అవసరం లేకున్న వారి డాటాను నమోదు చేసి వారిపేరుపై కళ్ళద్దాలను పక్కదారి పటిస్తున్నారని స్థానికంగా కొందరు చర్చించుకుంటున్నారు. అలాగే కొందరు సిబ్బంది తమకు అనుకూలంగా ఉన్నవారికి ఇస్తున్నట్లు, ఇచ్చిన వాటిని తర్వాత వెనక్కు తీసుకొని పక్కదారి పట్టినట్టు తెలుస్తోంది. దీంతో కంటి వెలుగు యొక్క ప్రధాన లక్ష్యం అవాయిడేబుల్ బ్లైండ్‌నెస్ ఫ్రీ తెలంగాణ నీరుకారుతుందని పలువురు రాజకీయ విశ్లేషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామగిరి మండలంలోని కంటి వెలుగు ప్రత్యేక క్యాంపుల్లో భాగంగా ఇప్పటికే రామయ్యపల్లి (బుధవారంపేట్) గ్రామంలో క్యాంపు నిర్వహణ పూర్తయింది. అయితే ఈగ్రామంలో 597మందికి స్కానింగ్ టెస్ట్ నిర్వహించి 54మందికి రీడింగ్ కళ్ళద్దాలను అందించారు. అదే విధంగా 179మందికి కళ్ళద్దాలు ఆర్డర్ పెట్టారు. మిగిలిన 63మందిని రేఫర్ చేశారని సమాచారం, అదే విధంగా రాజపూర్ గ్రామంలో నాలుగు రోజులుగా 563మందికి స్కానింగ్ టెస్ట్ నిర్వహించి 81మందికి రీడింగ్ కళ్ళద్దాలను మంగళవారం వరకు రెండు గ్రామాల్లో అందించారని సమాచారం. అదే విధంగా 115మందికి కళ్ళద్దాలు




ఆర్డర్ పెట్టారని. మిగిలిన 70మందిని రెఫర్ చేశారని సమాచారం. అయితే ఈక్రమంలో జరుగుతున్న ప్రత్యేక కంటి వెలుగు కార్యక్రమంలో అవసరం ఉన్న వాళ్లకు ప్రసుత్తం కళ్ళద్దాలు ఇవ్వకుండా లేవని మందులిచ్చి పంపుతున్నారని తెలుస్తోంది. కొందరికి మాత్రమే అద్దాలను ఆర్డర్లు పెట్టడం జరుగుతుందని తిప్పి పంపిస్తున్నారని వినిపిస్తున్నాయి. అలాగే అవసరం లేకున్న వారిని క్యాంపులకు తరలించి వారి వివరాలను నమోదు చేయించి కంటి అద్దాలు పంపిణీ చేసినట్టు ఫోటో దిగడంతో పాటు అద్దాల పంపిణీ చేసినట్టు రీకార్డులో నమోదు చేస్తున్నారని తెలుస్తోంది. దీంతో నిత్యం కొన్ని కంటి అద్దాలను పక్కదారి పట్టిస్తూ ఇటూ ప్రభుత్వ సొమ్మును దోచుకుంటూ మారో పక్కా ప్రభుత్వ ఆశయాన్ని నీరుగారేలా కొందరు సిబ్బంది చేస్తున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దీనిపై పూర్తి స్థాయిలో విచారిస్తే జరిగిన, జరుగుతున్న క్యాంపుల్లో పక్కదారి పట్టిన అద్దాల బాగోతం బయటపడుతుందని పలువురు అంటున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు, జిల్లాలో క్వాలిటి కంట్రోల్ బృందాలు ఈ వ్యవహారంపై విచారించి పక్కదారి పట్టించిన వారిపై చర్యలు తీసుకుంటారో.? అదే విధంగా ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ లక్ష్యం చేరేలా కృషి చేస్తారో చూడాలి.

## అగ్నిధార క్యాలెండర్ ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అగ్నిధార పత్రిక క్యాలెండర్‌ను పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.లక్ష్మినారాయణ కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పత్రికలు మంచి, చెడులపైన సమగ్ర విశ్లేషణ జరిపి వార్తలు, వాస్తవాలను ప్రచూరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ అయుబ్ ఖాన్, శ్రీనివాసులు, వీరబ్రహ్మాచార్యులు, కీర్తి రవేష్, నగేష్, రాజేష్, స్వామి, జైపాల్, చంద్రమౌళి, సతీష్, సత్యం, మహేందర్ తదితరులున్నారు.

## కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌస్, ఎమ్మెల్యే క్వార్టర్స్ ప్రారంభం

**- ప్రారంభించిన రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరమారావు**



**కరీంనగర్, ప్రభాతవార్త :** కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌస్, ఎమ్మెల్యే క్వార్టర్‌ను రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రారంభించారు. మంగళవారం కరీంనగర్ పట్టణంలో 12.99 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌస్‌ను, 4కోట్లతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, పంచాయితీ రాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోదకుమార్‌తో కలిసి రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రారంభించారు. అనంతరం గెస్ట్ హౌజ్‌లోని గధులను మంత్రి పరిశీలించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమపథకాల ప్రగతిపై జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. అనంతరం మార్చి 2022 నుండి జూలై 2023 వరకు పట్టణ ప్రగతి కార్యక్రమంలో చేపట్టిన పనులకు సంబంధించిన కరీంనగర్ జిల్లా పట్టణ ప్రగతి పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోదకుమార్, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, చొప్పదండి, మానకొండూర్, జగిత్యాల, రామగుండం ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, దాసరి మనోహర్‌రెడ్డి, డాక్టర్ ఎం సంజయ్, కోరుకంటి చందర్, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, సిపి సబ్బరాయుడు, స్థాని సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, నగర మేయర్ వై సునీల్‌రావ్, సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, జడ్పీ సీఈఓ ప్రియాంక ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో భగవతి స్కూల్ చిన్నారుల ప్రతిభ




**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** భగవతి పాఠశాలలో చిన్నారులు తమ తమ నైపుణ్యాలతో ప్రతిభను చాటుకున్నారు. కరీంనగర్ వేంకటేశ్వరాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో 5వ తరగతికి చెందిన బేబి వినయ తన నృత్యగానంతో ప్రతిభను చాటుకొని ప్రశంసా పత్రాన్ని పొందడం జరిగింది. ఒకటవ తరగతికి చెందిన మాస్టర్ ఈశాంత్ సాయి కూడా బ్రహ్మోత్సవాలలో పాల్గొని తన కీర్తనలతో అందరినీ అబ్బురపరుస్తు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. అదేవిధంగా సెయింట్ జాన్ పాఠశాలలో జరిగిన అండర్ మ్యాస్ట్రో చెస్ పోటీలలో పాల్గొని మొదటి బహుమతిని పొందడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల చైర్మన్ బి రమణారావు, కరెస్పాండెంట్ బి విజయలక్ష్మీ విద్యార్థులను అభినందించారు. ఇంకా భవిష్యత్‌లో మరెన్నో బహుమతులను గెలుచుకొని ముందుకు సాగాలని తెలియజేశారు.